ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 21 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 35 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సైబర్ నేరగాళ్లకు కమీషన్‌పై ఖాతాల అందజేత



# హైదరాబాద్‌లో ఎకో టౌన్..

## జపాన్ సంస్థలతో తెలంగాణ ఒప్పందం

జపాన్ :
జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని సందర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకుంటుంది. కిటాక్యూషు సిటీ మేయర్ కజుహిసా టేకుచితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చలు జరిపారు.





## జపాన్ లో రైజింగ్ టీమ్‌కి కిటాక్యుషులో

# సాంప్రదాయ స్వాగతం





జపాన్ : జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ బృందం కిటాక్యుషు మేయర్‌ను కలుసుకున్నారు. నగర మేయర్ కజుహిసా టకేచి తెలంగాణ బృందానికి సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులను మేయర్ స్వాగతించారు.

ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్య నగరంగా ఉన్న కిటాక్యూషులో విషపూరితమైన గాలి, నీరు, నేల ఉండేవి. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం అమలు చేసిన పరిరక్షణ విధానాలతో ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమ ఉదాహరణగా మారింది.

పర్యావరణ పరిరక్షణ, రీసైక్లింగ్ ఆవిష్కరణలు, సుస్థిరత పరంగా కిటాక్యుషు నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. పర్యావరణ పునరుజ్జీవనానికి, సుస్థిర నగర అభివృద్ధికి ఒక ఆదర్శ నమూనాగా మారింది. కాలుష్యం నుంచి బయటపడేందుకు కిటాక్యుషు నగరంలో అమలు చేసిన విధానాలను, ప్రస్తుతం పాటిస్తున్న జాగ్రత్తలను మేయర్ నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రి కి వివరించింది.

# ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)**
తెలంగాణలోని నిరుద్యోగులకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త అందించారు. టీజీఎస్‌ఆర్టీసీలో ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీటిలో 2 వేల డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ ఉద్యోగాలతోపాటు పలు పోస్టులు ఉంటాయని వెల్లడించారు.

మొత్తం 3038 ఉద్యోగాల్లో

డ్రైవర్ –2000
శ్రామిక్ –743
డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) %– 84
డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) %– 114
డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ %– 25
అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ %– 18
అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) %– 23
సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) – 11
అకౌంట్ ఆఫీసర్స్ %– 6
మెడికల్ ఆఫీసర్స్ జనరల్ %– 7
మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ %– 7

%ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం లో నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్ల క్యాలండర్




## నేషనల్ హెరాల్డ్ కేసు కాంగ్రెస్‌ని

# భయపెట్టడానికే

## బిహార్ బహిరంగ సభలో ఖర్గే



బక్సర్, ఏప్రిల్ 20: కాంగ్రెస్ పార్టీని భయపెట్టేందుకే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను చేర్చిందని ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఆరోపించారు. బిహార్‌లోని బక్సర్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ తాము ఎవ్వరికీ భయపడబోమన్నారు. ఈ కేసులో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సోదాలు చేపట్టాయని, వారికి ఏమీ దొరకలేదని చెప్పారు. బిహార్‌లో

## ఆదివాసుల అభివృద్ధి పునరంకింతం అయిన

# ప్రజా ప్రభుత్వం మాది

## పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క)



**ఆదిలాబాద్, ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)**
జల్, జంగల్, జమీన్ నినాదంతో తమ ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి పాటుపడుతుందని, పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునే బాధ్యత తమపై ఉందని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. 44 ఏళ్ల కిందట ఇంద్రవెల్లి కాల్పుల్లో మృతి చెందిన

# సై అంటే సై అంటున్న బీజేపీ–ఎంఐఎం

## 22 ఏళ్ల తర్వాత ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక!

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)**
22 ఏళ్ల తర్వాత ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరుగుతుండటంతో అందరి చూపు ఇప్పుడే గ్రేటర్ వార్ వైపేనే నెలకొంది. బలాబలాల్లో మజ్లిస్‌కు మొగ్గ ఉన్నా.. వార్ వన్ సైడ్ కాదంటోంది భారతీయ జనతా పార్టీ. ఇంతకీ ఎంఐఎం వర్సెస్ బీజేపీ పోరులో ఫలితం ఎలా ఉండబోతోంది? గాలిపటాన్ని అడ్డుకునేందుకు కమలం ముందున్న దారేది? అన్నదీ తెలంగాణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.
హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీలో 22ఏళ్లుగా మజ్లిస్ పార్టీ ఏఐఎంఐఎం పార్టీకే ఏకగ్రీవం. కానీ ఇప్పుడలా కుదరదంటూ బరిలోకి దిగింది భారతీయ జనతా పార్టీ. పాతబస్తీపై పట్టున్న మజ్లీస్‌కు వ్యతిరేకంగా బీజేపీ నిలబడింది. దీంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ రసవత్తరంగా మారింది. దాదారు 22 ఏళ్ల తర్వాత ఏప్రిల్ 23వ తేదీన ఎన్నిక జరగనుంది.

హైదరాబాద్ జిల్లా పరిధిలో జరిగే లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో బలాబలాలను పరిగణలోకి తీసుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబట్టలేదు.



# సై అంటే సై అంటున్న బీజేపీ-ఎంఐఎం

 మెజారిటీ మెంబర్స్ ఉన్న ఎంఐఎం అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం అనుకున్న తరుణంలో సెకెండ్ హయ్యేస్ట్ మెజారిటీ ఉన్న బీజేపీ బరిలో దిగడంతో ఎన్నికల ఓటింగ్ అనివార్యమైంది. ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ తరపున గౌతమ్ రావు అభ్యర్థులుగా పోటీ పడుతున్నారు.

ఈ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు మొత్తం 112 ఓట్లు ఉండగా.. అందులో 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మజ్లిస్ పార్టీకి 40 మంది కార్పొరేటర్లు, 9 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో 49 ఓట్ల బలం ఉంది. బీజేపీకి 19 మంది కార్పొరేటర్లు 6 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 25 మంది , బీఆర్ఎస్ కు 15o9 కలిపి 24. కాంగ్రెస్ 7o7 తో 14 సభ్యుల సంఖ్యాబలం ఉన్నాయి. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇప్పటికే పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోయినప్పటికీ, ఎంఐఎంకు మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ ఆశాభావంతో ఉంది. నామినేషన్ నాడే తమ గెలుపు లాంఛనం అంటూ ఎంఐఎం అభ్యర్థి ధీమా వ్యక్తం చేశారు.

గెలుపు కోసం కావాల్సిన సరైన సంఖ్యాబలం లేకున్నా.. బల్దియాపై పట్టు బిగించేందు కాషాయనేతలు పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు కాంగ్రెస్, బీఆర్ఎస్ జట్టుగా ఎంఐఎంకు సహకరిస్తున్నాయని ప్రజలకు ప్రూవ్ చేయడం తమ లక్ష్యమని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు బీజేపీ గెలుపును కోరుకుంటున్నారని, అందుకనుగుణంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు కూడా తమకు ఓటేస్తారని బీజేపీ అభ్యర్థి గౌతం రావు అంటున్నారు. జాతీయ వాదానికి, జాతీ విద్రోహులకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో డెఫినెట్ గా ఆయా పార్టీలను కాదని కార్పొరేటర్లు తనకు ఓటేస్తారని గౌతమ్ రావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు ఏ ఎవైనా గెలుపోటములు లెక్కచేయకుండా పోటీ చేసే పార్టీ బీజేపీ అని.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ఆయన అన్నారు.

హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కమలనాథులు.. గట్టిగానే కసరత్తు చేస్తున్నారు. పోలింగ్ నాటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఝలక్ ఇచ్చేలా తమకు ఉన్న 25 ఓట్ల కంటే అదనంగా ఓట్లు సాధిస్తామని అంటున్నారు. మరోవైపు ఇతర పార్టీల కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలతో మాట్లాడి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ పార్టీలోకి వస్తామన్న కార్పొరేటర్లకు పొలిటికల్ కేరీర్ గ్యారంటీ కూడా ఇస్తున్నట్లు సమాచారం. దీంతో చివరి క్షణం వరకు బీజేపీ ప్లాన్ ఎంతమేరకు వర్క్ అవుట్ అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గాలిపటం విజయబావుట ఎగురవేస్తుందా.. లేక నిజంగానే ఏదైనా మిరాకిల్ జరిగి కమలం వికసిస్తుందా వేచి చూడాలి..!

# హైదరాబాద్‌లో ఎకో టౌన్..

ఈ సందర్భంగా ఈఎక్స్ (%జుశ%) రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్పీ (%ూ9 ుూజ%), నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హోల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ పై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి.

ఒకప్పుడు పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి వివరించారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేందుకు ఆసక్తి ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదు అవసరం అని అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితో పాటు పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాద కరమై పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని అన్నారు.

హైదరాబాద్%-% కిటాక్యూషు రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ ఏర్పాటు చేయాలనే అంశం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్‌లో యువ శక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.

## ఆదివాసుల అభివృద్ధి పునరంకింతం అయిన ప్రజా ప్రభుత్వం మాది

గిరిజనులను స్మరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద మంత్రి సీతక్క ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కాల్పుల్లో మృతి చెందిన 15 కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ట్రైకార్ పథకం కింద ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేశారు.

పోడు భూములకు పట్టాలు కల్పిస్తాం.. సీతక్క

భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ఆదివాసులకు హక్కులతో పాటు వారి ఆశయాల సాధన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క అన్నారు. సంస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి నుండే సమర శంఖం పూరించి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు. పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడంతోపాటు మారుమూల గిరి గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఇంద్రవెల్లి సంస్కరణ సభకు గతంలో పాలకులు నిషేధజ్ఞలు విధించి కనీసం నివాళులు అర్పించకుండా అడ్డుకున్నారని అన్నారు. పలు గ్రామాలకు రోడ్ల విషయంలో కేంద్రంతో మాట్లాడి అనుమతులు సాధిస్తామని అన్నారు.

గిరిజనుల బతుకులు మార్చేది ఎప్పుడు..?అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని గిరిజన సంఘాల నేతలు అన్నారు. గిరిజన అమరవీరుల ఆశయాలు సాధించాలంటే కుటుంబానికి 5 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం, సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన తమ బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అడవుల నుండి ఆదివాసులను వెలగొట్టేందుకు పాలక ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయని ఆరోపించారు. కనీసం చేనులో బోర్ వెయ్యాలన్న అటవీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, రోడ్ల సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నామని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు వెడమ బొజ్జు, ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండెవిటల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీ సోయంబాపు రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆదివాసీ సంఘాల నేతలు జగ్గారావు, దుర్గ మేడి , కనకతు కారం, బొంత ఆశా రెడ్డి, ప్రభాకర్, ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ పాల్గొన్నారు. 2

# పాఠ్య పుస్తకాలు వస్తున్నాయి..

జగిత్యాల, ఏప్రిల్ 20 : పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థుల చేతికి పాఠ్యపుస్తకాలు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా గత యేడాది కాంగ్రెస్ సర్కారు అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసింది. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే వరకు కనీస మౌలిక వసతుల కల్పన ఏర్పాటులో భాగంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ వంటి మరమ్మతులు చేపట్టనున్నారు. విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు సకాలంలో అందించేందుకు ఇప్పటికే పిల్లల దుస్తుల కొలతలు తీసుకున్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, వర్క్ బుక్కులు పాఠశాలల ప్రారంభం నాటికి పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. జగిత్యాల జిల్లాకు ఎంత మేర అవసరమవుతాయో ఇప్పటికే విద్యా శాఖ అధికారులు రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదించారు. వాటిని దశల వారీగా రాష్ట్ర అధికారులు పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి విడత పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి.

జిల్లాలో కావాల్సినవి ఇలా...

జిల్లా వ్యాప్తంగా యూడైస్ ఆధారంగా ఒక్కో విద్యార్థికి తరగతిని బట్టి 5 నుంచి 11 పుస్తకాలు అవసరమవుతాయి. 2023-24 యూడైస్ ప్రకారం జిల్లాలో 853 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 85,368 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ సుమారు 3,86,406 పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయన్న అంచనాతో జిల్లా విద్యాశాఖాధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఇందులో ఒకటో తరగతి పుస్తకాలు 12,180, రెండో తరగతి 12,220, మూడో తరగతి 16,360, నాలుగో తరగతి 16,870, ఐదో తరగతి 28,180 పుస్తకాలు అవసరమున్నాయి. ఆరో తరగతి 46,460 పుస్తకాలు, ఏడో తరగతి 48,000, ఎనిమిదో తరగతి 58,570, తొమ్మిదో తరగతి 71,940, పదో తరగతి 75,880 పుస్తకాలు అవసరం అవుతాయని అంచనా వేశారు. ఇప్పటి వరకు జిల్లాకు 44,190 పాఠ్య పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. ఇంకా 3,42,216 పుస్తకాలు రావాల్సి ఉన్నాయి.

ఫనోట్ బుక్కులు సైతం...

ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్కులు సైతం ప్రభుత్వం అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా పలు నోట్ బుక్కులు సైతం జిల్లాకు చేరుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 3,82,321 నోట్ బుక్కులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ప్రాథమిక పాఠశాలల పిల్లలకు అవసరమైన వర్క్‌బుక్స్ సైతం పంపిణీ చేయనున్నారు. 6వ, 7వ తరగతుల విద్యార్థులకు ఆరు చొప్పున, 8వ తరగతి విద్యార్థులకు 8 నోటు బుక్కులు, 9వ, 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి 14 చొప్పున నోట్ బుక్కులు అందజేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక సంస్థల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, టీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్, కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడానికి అవసరమైన కసరత్తులు జరుగుతున్నాయి.

బరువు తగ్గించి..

పాఠ్య పుస్తకాల బరువు మోత విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. పుస్తకాల బరువు మోతను నివారించేందుకు పుస్తకం ముద్రించే కాగితం మందం తగ్గించారు. దీంతో బరువు తగ్గి పిల్లల ఇబ్బందులు తీరనున్నాయి. జిల్లా వ్యాప్తంగా అవసరమయ్యే పుస్తకాల సంఖ్యలో వంద శాతం వరకు పుస్తకాలు బడులు తెరిచే నాటికి అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, మరాఠీ భాషాల్లో వీటిని రూపొందించారు.

ఫదరూర్ క్యాంపు గోదాంలో నిల్వ

జిల్లా కేంద్రానికి చేరుకుంటున్న పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, వర్క్ బుక్కులను దరూర్ క్యాంపులో గల ప్రత్యేక గోదాంలో విద్యాశాఖ అధికారులు నిల్వ చేస్తున్నారు. ఇందుకు ఆరుగురు సభ్యులుగా ప్రత్యేక బృందం అధికారులకు బాధ్యతలు అప్పగించారు. డిస్ట్రిక్ట్ టెక్ట్స్ బుక్స్ మేనేజర్‌గా ద్రోణంరాజు వెంకట రామకృష్ణ వ్యవహరిస్తుండగా ఐదుగురు సీఆర్‌పీలు, ఒక సహాయ అధికారి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జిల్లా కేంద్రానికి పుస్తకాలు పూర్తిగా చేరుకున్న తర్వాత వాటిని మండల విద్యా వనరుల కేంద్రానికి పంపించనున్నారు. అక్కడి నుంచి పాఠశాలలకు పంపిణీ చేయనున్నారు. జూన్ తొలి వారంలో పాఠశాలల పునః ప్రారంభం లోపు కొత్త పుస్తకాలు వారికి అందిచేలా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అరకొరగా వస్తే సమస్యలే

పూర్తి స్థాయిలో పుస్తకాల సరఫరా కాకుండా అరకొరగా వస్తే సమస్యలు ఎదురయ్యే అవకాశాలున్నాయి. గత యేడాది పుస్తకాలు ముందుగానే వచ్చినప్పటికీ కొన్ని తరగులు, సబ్జెక్టులకు సంబంధించి సరఫరా కాలేదు. ప్రధానంగా ఇంగ్లీష్ మీడియం పుస్తకాలు రాలేదు. హిందీ పాఠ్య పుస్తకాలు కొరత నెలకొంది. దీంతో చదువుకునేందుకు ఉన్నత తరగతుల విద్యార్థులు ఇబ్బందుల పాలయ్యారు. ప్రస్తుత విద్యాసంవత్సరమైనా పుస్తకాలు పూర్తి స్థాయిలో అందేలా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరముంది. పాఠశాలలు తెరిచే సమయానికి పాఠ్యపుస్తకాలను అరకొరగా పంపిణీ చేస్తుండడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. పాఠశాలలను ప్రారంభించే సమయానికి విద్యార్థుల చేతుల్లో పుస్తకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సకాలంలో పుస్తకాలు అందిస్తాం

-ద్రోణంరాజు వెంకట రామకృష్ణ, డిస్ట్రిక్ట్ నోట్ బుక్ మేనేజర్

వచ్చే విద్యా సంవత్సరానికి ఉచిత పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు సకాలంలో అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా కేంద్రానికి వచ్చిన పుస్తకాలను ప్రధానోపాధ్యాయులకు అందించి పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థులకు సరఫరా చేస్తాం. జిల్లా కేంద్రం నుంచి మండలాలకు అక్కడి నుంచి పాఠశాలలకు అవసరమైన సంఖ్యలో పుస్తకాలను అందజేస్తాం.

ఇబ్బందులు లేకుండా చూడాలి

-దొనికెల నవీన్, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు

జిల్లాలో రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ జరపాలి. ప్రభుత్వం పాఠ్య పుస్తకాల సరఫరాలో జాప్యం జరగకుండా చూడాలి. విద్యార్థులకు అవసరమైన పుస్తకాల సరఫరాపై దృష్టి సారించాలి. సకాలంలో పుస్తకాలు అందితేనే బోధన సక్రమంగా జరుగుతుంది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.



## ఆర్టీసీలో త్వరలోనే 3038
# ఉద్యోగాలకు నోటిఫికేషన్ !

ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## సైబర్ నేరగాళ్లకు కమీషన్‌పై ఖాతాల అందజేత

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)**
 సైబర్ నేరగాళ్లకు కమీషన్ పద్ధతిలో బ్యాంకు ఖాతాలు సమకూర్చుతూ సహకరిస్తున్న ముంబై యువకుడిని హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. నవీ ముంబైలో ఉంటున్న రష్మిత్ రాజేంద్ర పాటిల్ (22) ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. సులభంగా డబ్బులు సంపాదించేందుకు సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపి వారికి బ్యాంకు ఖాతాలు సమకూర్చడం మొదలుపెట్టాడు. సైబర్ నేరగాళ్లు తాము మోసం చేసి కాజేసిన సొమ్మును రష్మిత్ ఇచ్చిన ఖాతాలకు బదిలీ చేసేవారు. వాటిలోకి వచ్చిన డబ్బులో కొంత కమీషన్ తీసుకొని మిగతా డబ్బును వారు చెప్పిన ఖాతాలకు బదిలీ చేస్తున్నాడు. ఇదిలాఉండగా..

హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి (56)ని షేర్ మార్కెట్లో పెట్టుబడి పేరుతో మోసం చేసిన సైబర్ నేరగాళ్లు ఆయన నుంచి రూ.2.43 కోట్లు వసూలు చేశారు. ఈ డబ్బును రష్మిత్ అందించిన బ్యాంకు ఖాతాల్లో జమ చేయించారు. బాధితుడు సైబర్ క్రైం ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రష్మిత్ సమకూర్చిన బ్యాంకు ఖాతాల్లో బాధితుడి డబ్బు డిపాజిట్ అయినట్లు గుర్తించారు. సైబర్ క్రైం డీసీపీ కవిత దార ఆదేశాల మేరకు సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ పి. ప్రమోద్, ఎస్సై షేక్ అజీజ్‌ల బృందం ముంబై వెళ్లి నిందితుడు రష్మిత్‌ను అరెస్ట్ చేసి నగరానికి తరలించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు కాంగ్రెస్‌ని
# భయపెట్టడానికే

అధికారం కోసం సీఎం నితీశ్ పార్టీలు మారుతుంటారని ఖర్గే ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్‌కు ఇస్తామన్న 1.25 లక్షల కోట్ల ప్యాకేజీ సంగతి ఏమైందని ఖర్గే ప్రశ్నించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేను ఓడించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో బీజేపీ అబద్ధాలను వెల్లడించేందుకు ఈ నెల 21 నుంచి 24 వరకు 57 నగరాల్లో కాంగ్రెస్ నేతలు ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహిస్తారని ఆ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా తెలిపారు.

# 1200 కోట్ల ప్రభుత్వ భూమి పంచుకున్నారు

**ఏళ్లుగా 2 సొసైటీల పోరు**
**ఫోర్జరీ పత్రాలతో చెరబట్టేందుకు మరొకరి యత్నం**
**రాజీకి వచ్చిన సొసైటీలు.. వాటాలు వేసుకున్నాయి**
**సర్కారు స్థలమని తేల్చిన రెవెన్యూ అధికారులు**



బంజారాహిల్స్,: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఎక్కడైనా భూమి బంగారమే.. అదే నగరం నడిబొడ్డున ఖరీదైన బంజారాహిల్స్‌లోని రోడ్ నంబర్-12లోని ఎమ్మెల్యే కాలనీ రోడ్డు సమీపాన గల ఏసీబీ కార్యాలయం ఎదురుగా 102/1 సర్వేనంబర్‌లోని 12 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ సుమారు రూ.1200 కోట్లపై మాటే. అత్యంత విలువైన ఈ భూమిపై రెండు సొసైటీలు కన్నేశాయి. తమదంటే తమదంటూ బంజారా కుంజ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, యమునా నగర్ కోఆపరేటివ్ సొసైటీ స్వాధీనం చేసుకునేందుకు పోటీ పడ్డాయి. ఆ సొసైటీల మధ్య కొన్నేళ్లుగా గొడవలు జరిగాయి. క్రిమినల్ కేసులూ నమోదయ్యాయి. రెండు సొసైటీల ప్రతినిధులూ డాక్యుమెంట్లు సృష్టించి యాజమాన్య హక్కులు తమవంటే తమవని కోర్టుకూ వెళ్లారు. మధ్యలో మరో ప్రైవేటు వ్యక్తి పోర్జరీ సంతకాలతో తప్పుడు పత్రాలు సృష్టించి.. భూమిని చెరబట్టేందుకు ప్రయత్నించాడు.

 ఈ పరిస్థితుల్లో ఆ రెండు సొసైటీల ప్రతినిధులు రాజీకి వచ్చి మధ్యేమార్గంగా భూమిని పంచుకుని సరిహద్దులు నిర్ణయించుకున్నారు. బంజారా కుంజ్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్.. తమ భవనం వైపు కొంత స్థలంలో గది నిర్మిస్తే.. యమునా నగర్ కోఆపరేటివ్ సొసైటీ హద్దులు నిర్ణయించింది. ఇంత జరుగుతున్నా ఇటువైపు చూడని షేక్‌పేట మండల రెవె న్యూ అధికారులు ఇటీవల రికార్డులు తనిఖీ చేశారు. తమ పరిధిలోని హకింపేట గ్రామం టీఎస్-193 వార్డు లోపల 102/2 సర్వేనంబర్‌లోని 12 ఎకరాల భూమి సర్కారుదేనని నిర్ధారించారు. ఆ వెంటనే షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి, తమ సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. నిర్మాణాలు కూల్చేసి స్థలం స్వాధీనం చేసుకుని.. దాని చుట్టూ ఇనుప కడ్డీలతో ప్రహరీ, నీలిరంగు షీట్లు ఏర్పాటుచేశారు.

## అప్పుల బాధతో అన్నదాత ఆత్మహత్య

**అప్పుల బాధతో అన్నదాత ఆత్మహత్య**
**పొలంలో విద్యుదాఘాతంతో రైతు మృతి**
**మంచిర్యాల, మెదక్ జిల్లాల్లో ఘటనలు**

జైపూర్, పెద్దశంకరంపేట, ఏప్రిల్ 20 : పంట దిగుబడి సరిగా రాక, అప్పుల బాధ భరించలేక ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని పొనూరు గ్రామానికి చెందిన రైతు మంతెన కుమార్ (39) తనకున్న రెండెకరాల పొలంలో వరి పండిస్తున్నాడు. గతేడాది రెండు సార్లు బోర్లు వేయించినా నీరు పడలేదు. మూడేళ్లుగా ప్రతికూల పరిస్థితులతో దిగుబడి తగ్గి రూ4 లక్షల వరకు అప్పులయ్యాయి. ఓ వైపు పంట చేతికి అందకపోవడం మరోవైపు చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్తాపానికి గురై శనివారం రాత్రి పురుగు మందు తాగాడు.
కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా, మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం మక్తలక్ష్మాపూర్‌కు చెందిన నాగ్‌ధర్ బేతయ్య (50) ఎకరం పొలంలో వరి సాగు చేశాడు. పంటను రక్షించుకునేందుకు బేతయ్య విద్యుత్ వైర్లతో పొలం చుట్టూ కంచెను ఏర్పాటు చేసుకున్నాడు. ఆదివారం తెల్లవారుజామున పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లగా.. ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి బేతయ్య అక్కడికక్కడే మృతిచెందాడు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 20(అక్షరం న్యూస్)**

ఓదెల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థులు నాగపురి రాజు అరుకాల తిరుపతి మిట్టపల్లి శంకర్ పి బిక్షపతి నూతి శంకర్ ఆధ్వర్యంలో
ఓదెల జిల్లా పరిషత్ హైస్కూల్లో 1999 2000 లో పదవ తరగతి. చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ హాజరయ్యారు ఈ నేపథ్యంలో పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి విద్య గురువులైన రంగారావు గిరిధర్. మల్లారెడ్డి విజయ్ కుమార్ వెంకటేశ్వర్లు నతనియాల్ మంద సమ్మయ్య పల్కపాటి రాజేష్ కుమార్ తీర్థాల సదానందం లను ఘనంగా శాలువులతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా

పలువురు పూర్వ గురువులు మాట్లాడుతూ, 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ జరుపుకోవడం దానికి మమ్మల్ని ఆహ్వానించడం చాలా సంతోషమని ఈ నేపథ్యంలో ఆ రోజుల్లో అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 25 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడం చాలా ఉపయోగం ఉందని మన తోటి చదువుకున్న విద్యార్థులు ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నారు వారు ఎలా బతుకుతున్నారు వాళ్ళ జీవన విధానం ఏమిటి వారి పిల్లల భవిష్యత్తు ఏమిటి అనేది క్లుప్తంగా ప్రతి ఒక్కరికి ఈ పరిచయ వేదికపై అర్థమవుతుందని ఎలాంటి సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ఎవరికైనా ఆపద కలిగితే మేమంతా ఉన్నాం అనే ఒక సందేశం పంపడమే దీని ఉద్దేశం అని అదే విధంగా మరియు విద్యార్థులకు కావాల్సింది మంచి ప్రేమ ఆప్యాయత అనురాగం ఏ స్థాయిలో ఉన్న మనం కలిసి చదువుకునే రోజుల్లో కలిగిన జ్ఞాపకాలను స్మరించుకోవడం అనేది ఒక గొప్ప విషయం అదేవిధంగా ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మ్యాస్ కంప్యూటర్. ప్రధానమైనవని మెరుగైన విద్య తోటే ఆర్థిక లాభాలు ఆర్థిక వ్యవస్థ మెరుగుపడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో ఒకటి అయ్యామని ఆప్యాయత అందరు ఈ వేదికపై పలకరించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో గురువులు రంగారావు గిరిధర్ మల్లారెడ్డి విజయ్ కుమార్ వెంకటేశ్వర్లు నతానియల్ మంద సమ్మయ్య పలకపాటి రాజేష్ కుమార్ తీర్థాల సదానందం మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు పూర్వ విద్యార్థులు నాగపురి రాజు మిట్టపల్లి శంకర్ పరకాల తిరుపతి పి బిక్షపతి నూతి శంకర్ నాగవెల్లి శ్రీనివాస్ రాజేందర్ రమేష్ లక్ష్మారెడ్డి కుమార్ రామడుగువెంకటేష్ కుమారస్వామి రాజేంద్రప్రసాద్ సునీత సంధ్య కల్పన రూప రమ్య జ్యోతి రాఘవులు తోటపల్లి రాజకుమార్ పాల్గొన్నారు








# పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన...డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలోత్ శివ సోదరుడు కోటేష్–రేవతి ల వివాహం నకు, కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన –చల్ల నరసింహారావు – కరుణమ్మ దంపతుల కూతురు పూజిత వెంకటేష్ ల వివాహానికి,కామేపల్లి మండలం పొన్నేకల్లు గ్రామానికి చెందిన కొయ్యడ తిరుమలి=పద్మ దంపతుల కుమారుడు వేణు,వరలక్ష్మి ల వివాహానికి మరియు. నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామానికి చెందిన పూజల రమణ – భాగ్యమ్మ ల కుమారుడు ప్రశాంత్, దీపికల వివాహానికి మరియు ఖమ్మం నగరానికి చెందిన ధనియాకుల వెంకటేశ్వర్లు– అచ్చమ్మల కుమారుడు సాయి ప్రసాద్, శ్రీ నవ్య ల వివాహ కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి, నిండు నూరేళ్లు పచ్చని సంసారాలతో, కళకళలాడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు చింటూ మంద రాములు లక్కు బాసు, బొడ్డు లక్ష్మీనారాయణ, ఆలోతు శివ కవిరాజు భత్తుల వీరబాబు, చల్ల మల్లయ్య మున్నా భాస్కర్ దేరంగుల రామారావు దేరంగుల తిరపయ్య, చల్ల నాగేశ్వరరావు తిరుమల కొండ బాబు దండగల దేవేంద్ర, చెన్ను వెంకటయ్య, మల్లె బోయిన శ్రీను బి హనుమంతరావు, వధూవరుల బంధుమిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వార్డెన్ అనితపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి.

**-ఆశ్రమ పాఠశాలలో పోలీసు కానిస్టేబుల్ ల ఇష్టారాజ్యాన్ని అరికట్టాలి.**
**- అలసత్వముగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు...**
**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్.**

మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 20.
విధి నిర్వహణలో నిబంధనలు మీరి వ్యవహరిస్తున్న వార్డెన్ అనిత పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో గల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని కానిస్టేబుల్ పేరును వాడుకొని అమ్మాయిని హాస్టల్ నుండి బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనిత ను 24 గంటల వివదిలో శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కూడా గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఈ విషయాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ పిఓ ఏటూరునాగారం, పిఓ భద్రాచలం దృష్టికి తీసుకువెళ్లిన కూడా హాస్టల్ వార్డెన్ అనిత పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, చర్యలు తీసుకోకపోగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్ అనితను రక్షించడానికి ప్రయత్నం చేశారు. గతంలో కూడా అదే వసతి గృహంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక కానిస్టేబుల్ అన్ని తానై వార్డెన్గా వ్యవహరించి వసతి గృహానికి కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ వంటి వస్తువులను తానే స్వయంగా హాస్టల్ కు అందించేవాడు. ఇకనైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి, లంచాల మాయలో పడకుండా సదరు వార్డెన్ అనిత పై చర్యలు తీసుకొని 24 గంటల లోపల సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వసతి గృహాలలో పోలీసు కానిస్టేబుల్ ల అరాచకాలను అరికట్టి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనియెడల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలు నాయక్, సిరోలు మండల అధ్యక్షులు జైల్ సింగ్ నాయక్, మరిపెడ మండల అధ్యక్షులు సురేష్ నాయక్, ధరావత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్సీఐ క్రాస్ రోడ్డు లోని అంబేడ్కర్ చుట్టూ ఫ్లెక్సీలు తీసివేయండి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఫ్లెక్సీ లు పెడుతూ వివిధ రకాల అడ్వర్టైజ్మెంట్లు బోర్డులతో అంబేద్కర్ కనిపించకుండా చేస్తున్నారని ఎన్టిపిసి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ దుర్గం నరసయ్య తెలిపారు. అదే విధంగా అంబేద్కర్ భవనం గురించి కేటాయించిన స్థలం లో కొందరు దుకాణలు పెడుతున్నారు. అలాంటి దుకాణాలను తొలగించాలని ఆయన మున్సిపల్ అధికారులను కోరారు. అదేవిధంగా అంబేడర్ కనిపించకుండా చుట్టూ పెట్టిన ఫ్లెక్సీలు కూడా తొలగించాలని కోరారు. అంబేద్కర్ భవనం కోసం కేటాయించిన స్థలాన్ని గతంలో వెంకట్ స్వామి కొంత నిధులు ఇచ్చి బేస్మెంట్ వరకు లేపామని అన్నారు. ప్రస్తుత ఎంపీ నిధులు కేటాయించి ఈ భవన నిర్మాణానికి సహాయం చేయాలని ఆయన కోరారు.

# సిపిఐ మాజీ ఎంపీ, గని కార్మిక నేత టిబి విఠల్ రావు తనయుడు రాకేష్ మృతి.

**ఘన నివాళులర్పించిన సిపిఐ శ్రేణులు.**
**కొత్తగూడెం నుంచి మృతదేహాన్ని హైద్రాబాద్కు తరలింపు ..**
**విఠల్ రావు కుటుంబానికి అండగా ఉంటాం : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఎప్రిల్ 20/ అక్షరం న్యూస్ – :**

సిపిఐ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు, తొలితరం కమ్యూనిస్టు, దివంగత నేత టి బి విఠల్ రావు తనయుడు, కొత్తగూడెం పట్టణం రైటర్ బస్తీకి చెందిన టిబి రాకేష్ (60) శనివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. తన ఇద్దరు చెల్లెలు ప్రతిమ, అరుణతో మృతుడు రాకేష్ రైటర్ బస్తీలో నివాసముంటున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాకేష్ శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. రాకేష్ మృతదేహం వద్ద నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యుల సూచన మేరకు హైదరాబాద్లోని చిలకలగూడలో ఉంటున్న విఠల్ రావు రెండో కుమారుడు గణేష్ గృహానికి రాకేష్ మృత దేహాన్ని అంత్యక్రియలు జరిపేందుకు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వర్కర్స్ యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి తదితరులు రాకేష్ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యూసుఫ్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె స్వామి, వి మహేందర్, అయ్యాలం, ఆర్ శేఖర్ , ఇన్సాఫ్ భద్రాద్రి జిల్లా నాయకులు ఎస్ కె ముక్తియార్ తదితరులు మృతదేహంపై పార్టీ జెండాని, పూలమాలను ఉంచి ఘన నివాళు లర్పించారు, అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా, ఏఐటీయూసీ నేతగా ప్రజలకు, కార్మికవర్గానికి విఠల్ రావు యెనలేని సేవలు అందించారని, పార్లమెంటు సభ్యునిగా బొగ్గుగని కార్మికులకు బోనస్ (పిఎల్ఆర్) చట్టాన్ని విఠల్ రావు సాధించిపెట్టారని తెలిపారు. యూనియన్కు, పార్టీకి సేవలందించిన విఠల్ రావు కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని స్పష్టం చేశారు.



# రైతులకు గిట్టుబాటు ధర కల్పించింది కేంద్ర ప్రభుత్వమే



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 20:**

రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసేది ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమేనని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కోమల్ల గ్రామంలో ఐకెపి ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం క్వింటాళుకు రూ.2320 గిట్టుబాటు ధర కల్పిం చడంతో పాటు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగడానికి నీరు, ధాన్యం తూర్పాలబట్టే మిషన్, కరెంటు తదితర సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వం కల్పించినవేనని, అలాగే తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మంద వేంకటేష్ యాదవ్, వల్లాల శ్రీనివాస్, బాల్నే వెంకటయ్య, మంకెన అన్నపురెడ్డి, మందరాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 20.**

ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని పద్మశాలి సంఘం నేతలు ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కోరారు. ఆదివారం జిల్లాలోని కేసముద్రం మండలంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి నివాసంలో నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నేతలు,వేం నరేందర్ రెడ్డిని, శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఘంట సంజీవరెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత వర్గాలకు ప్రభుత్వం అన్ని విధాల గా సహకరించడం అర్హనీయమని దానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి కి మా సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ అన్ని విధాల మా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ కుటుంబ సభ్యులందరికీ మన ప్రభుత్వ ఆశీస్సులు ఉండాలని, మా సంఘ తమ పార్టీకి నిత్యం అన్ని విధాల సహకరిస్తుందని తెలిపారు. కలిసిన వారిలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిలక మారి వెంకటేశ్వర్లు,జనరల్ సెక్రెటరీ సామల నరసయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాల సాగర్, మార్కండేయ టెంపుల్ ప్రెసిడెంట్ కైరం కొండ వీరన్న శ్రీనివాస్,తాటి పాముల రవి, పరికపండ్ల అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతల సమావేశం..
# పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆదివారం ఖమ్మం తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నేతల సమావేశం లో పాల్గొన్నారు. ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతానికి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. సమావేశం లో
ఖమ్మం బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, వివిధ నియోజకవర్గాల ఇంచార్జ్ లు పువ్వాడ అజయ్ కుమార్, సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వర్ రావు, బానోత్ హరిప్రియ నాయక్, బానోత్ మదనలాల్, మానె రామకృష్ణ, లింగాల కమల్ రాజ్, నాయకులు కొండబాల కోటేశ్వరరావు, బానోత్ చంద్రవతి, దిండిగాల రాజేందర్, రావులపల్లి రాంప్రసాద్, ఉప్పల వెంకట రమణ, బిచ్చాల తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 20:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయ డు 75వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో టీడీపి నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపి నాయకులు కేకు కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షుడు బొక్క రామ చంద్రయ్య, తానాజీ, మహ్మద్ జహంగీర్, ఉమ్మగోని నర్సయ్య, కొంగరి నర్సింగరావు, అడ్డూరి శ్రీనివాస్, మల్లేషం, మారపాక యాదగిరి, పన్నాల బక్కయ్య, శ్రీనివాస్, పిన్నింటి మల్లారెడ్డి, మధుసూదన్, శ్రీహరి, సికిందర్, యాదగిరి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు మేలు..

-పాత వక్ఫ్ చట్టం అమలు.. చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకోవడమే
- వందలో 70శాతం మందికీ అన్యాయమే జరిగేది..
-బీజేపీ కొత్త చట్టంతో మైనార్టీ మహిళలకు ఉపయోగం..
-ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలదే తీసుకోవాలి..
-బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
-వక్ఫ్ చట్ట సవరణ%-%జన జాగరణ అంశంపై వర్క్‌షాప్..
- ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకులు
- చరవాణిలో సందేశానిచ్చిన పొంగులేటి..
-దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 అక్షరంన్యూస్)

వక్ఫ్ బోర్డు సవరణ చట్టం అమలుతో పేద ముస్లింలు ముఖ్యంగా మైనార్టీ మహిళకు ఎంతో మేలు చేకూరుతుందని, పాత వక్ఫ్‌బోర్డు అమలు అంటే చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే చందంగానే ఉంటుందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు న్యాయవాది, బీజేపీ రాష్ట్ర నాయకులు సుంకర మౌనిక విమర్శించారు. వక్ఫ్ చట్ట సవరణ 2025 జన జాగరణ అభియాన్ పేరుతో ఖమ్మం నగరంలోని హెూటల్ మినార్ గ్రాండ్‌లో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన, వర్క్‌షాప్ కన్వీనర్ ఇవి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అతిధులు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. తొలుత వక్ఫ్ సవరణ చట్టాన్ని పార్లమెంటు, రాజ్యసభల్లో ప్రవేశపెట్టి వాటిని ఆమోదించిన భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బీజేపీ తమిళనాడు, కర్నాటక సహ ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం వలన ముస్లీం మైనార్టీలకు వనగూరే ఉపయోగాలు, పకడ్బందీగా అమలు కాకపోతే వచ్చే నష్టాలను గురించి చరవాణిలో తన




సందేశం ద్వారా తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించిన బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు, ముస్లిం మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యానికి మేమే కారణం అని జబ్బలు చరుచుకునే కాంగ్రెస్ నేతలు, వారికి వత్తాసు పాడుతూ పబ్బం గడుపుకునే కమ్యూనిస్టు పార్టీలు, ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ తొత్తు పార్టీ అయిన బీఆర్ఎస్‌లు కలిసి వక్ఫ్ చట్ట సవరణ గురించి ముస్లిం మైనార్టీలను భయాందోళనలకు గురి చేస్తూ దేశాన్ని అగ్నిగుండంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వందలో 70శాతం మందికి అన్యాయం జరిగితే కేవలం ధనిక ముస్లింలకు మాత్రమే మేలు జరిగేదని వివరించారు. ఇక 1925లోనే బ్రిటిష్ పాలకులు వక్ఫ్ చట్టాన్ని ప్రారంభించారని, 2013లో యూపీఏ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చట్టంగా మార్చి వక్ఫ్ బోర్డుకు అనేక హక్కులను కల్పించి దోచుకోవడానికి నాందీ పలికిందని విమర్శించారు. వక్ఫ్‌బోర్డు వలన ముస్లీంలకు అన్యాయం తప్ప ఉపయోగం ఏమాత్రమూ లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియపరిచేందుకు, వారిని ఛైతన్యపరిచేందుకు బీజేపీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హైకోర్టు అడ్వకేట్ మౌనిక సుంకర, రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఇప్పటి వరకు అమల్కైన వక్ఫ్‌బోర్డు చట్టంతో పేద, మధ్యతరగతి ముస్లీంలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మైనార్టీ కుటుంబాల్లో యువతుల వివాహం చేసే హక్కు కూడా వక్ఫ్‌బోర్డు నిర్ణయం మేరకే జరిగేదని, తల్లిదండ్రుల ఆస్తుల్లో మహిళలకు హక్కు లేకుండా వక్ఫ్‌బోర్డు కఠినంగా వ్యవహరించేదని విమర్శించారు. ఎక్కడ ఖాళీ జాగా కనిపించినా అది వక్ఫ్‌బోర్డుదేనంటూ ధౌర్జన్యం చేసేవారని, అప్పటి చట్టంలో వక్ఫ్‌బోర్డు నిర్ణయాలను కోర్టు వ్యవస్థ కూడా ప్రశ్నించే అవకాశం లేకుండా ఉండేదని వివరించారు. దేశ పౌరుల ప్రతిష్టను కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్ష నేతలు ప్రపంచదేశాలకు తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్ర నేతలు తమ డిఎన్ఏ పరీక్ష చేయించుకుంటే ఏదేశానికి చెందినవారో తేట తెల్లమవుతుందని, అలాంటి వారు బీజేపీని విమర్శించడం తమ అహంకారానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు నున్నా రవి కుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, విజయరాజు, వర్క్‌షాప్ కన్వీనర్ ఇవి.రమేష్, కో%-%కన్వీనర్లు వీరవెల్లి రాజేష్ గుప్తా, కొలిపాక శ్రీదేవి, ఎస్కె.యాకూబ్ పాషా, పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు..

## అందులో సోనియా, రాహుల్..ఎవరున్నా సరే..
## చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది..
## నేషనల్ హెరాల్డ్ ద్వారా వేల కోట్ల కుంభకోణం..
## బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి ఆగ్రహం..
## కృషిభవన్ కూడలిలో రాస్తారోకో..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదని, నేషనల్ హెరాల్డ్ పత్రిక పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ కుంభ కోణానికి పాల్పడిరదని, రూ.90 కోట్ల పెట్టుబడి పెట్టి, వేల కోట్ల ఆస్తులను దోచుకుంటుంటే న్యాయవ్యవస్థ చూస్తూ ఊర్కుంటుందా?, అందుకే ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ జరుపుతుందని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలే కాదు ఇంకెవరున్నా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, తప్పు చేసిన వారికి కచ్చితంగా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లు రావడం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ మాజీ ఎంపీలు అంజన్ కుమార్, అద్దంకి దయాకర్‌ల తీరుకు నిరసనగా ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో హెూటల్ మినార్ గ్రాండ్ నుండి కృషి భవన్ కూడలి వరకు ర్యాలీగా వచ్చి పార్టీ శ్రేణులతో కలిసి ఆయన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో మనీలాండరింగ్ జరిగిందని, రూ.90 లక్షలు పెట్టుబడి పెట్టి, వేల కోట్లు ఎలా దోచుకుంటారని ప్రశ్నించారు. ఈ అంశంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నేతలు దేశ ప్రధాని నరేంద్రమోడీపైన విమర్శలు చేయడాన్ని ఆయన ఖండిరచారు. ముఖ్యంగా కాంగ్రెస్ మాజీ ఎంపీలు అంజన్ కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్‌లు నరేంద్ర మోడీ గురించి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థాయిని మరిచి ప్రధానిపై విమర్శలు చేసిన వారు ఒళ్లు దగ్గర పెట్టుకొని ఉండాలని, లేనిపక్షంలో బీజేపీ కుటుంబం ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు నిరసన సెగ తగలక తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు, హైకోర్టు అడ్వకేట్ మౌనిక సుంకర, రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌గౌడ్, పాలేరు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు నున్నా రవి కుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, విజయరాజు, వర్క్‌షాప్ కన్వీనర్ ఇవి.రమేష్, కో%-%కన్వీనర్లు వీరవెల్లి రాజేష్ గుప్తా, కొలిపాక శ్రీదేవి, ఎస్కె.యాకూబ్ పాషా, పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు.



# చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**
**తక్కువ ఖర్చుతో అధిక ఆయకట్టు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత..**
**మధిర మండలంలో ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యాం నిర్మాణం, రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సి.ఎం.**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్/మధిర, ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మధిర మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. ఈ సందర్భంగా సిరిపురం గ్రామ శివారులో ఉప ముఖ్యమంత్రిని మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికి దారి వెంట పూల వర్షం కురిపిస్తూ మహిళలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 6 కోట్ల 85 లక్షలతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు, సిరిపురం గ్రామంలో ఐదు కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, 10 కోట్ల 31 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన మధిర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ భవన నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మహాదేవపురం గ్రామంలో సుమారు 952 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 12 కోట్ల 14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మహాదేవాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి, రాయపట్నం గ్రామంలో 1079 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన రాయపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర మునిసిపాలిటీ 3వ వార్డు, అంబారుపేటలో మధిర నుండి ములుగుమాడు వయా నిదానపురం వరకు ఉన్న రహదారిని 25 కోట్ల అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా అభివృద్ధి చేయుటకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఉపముఖ్యమంత్రి, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మధిర మండలం సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే దిశగా వైరా నదిపై 6 కోట్ల 85 లక్షలతో చెక్ డ్యాం నిర్మిస్తున్నామని, చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ వృద్ధికి దోహద పడతాయని, వేసవి, చలి కాలంలో భూగర్భ జలాల కొరత తగ్గిపోతుందని అన్నారు. చెక్ డాం పైన 3 చిన్న ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, చెక్ డ్యాం నిర్మాణం వల్ల బ్యాక్ వాటర్ 1.5 కిలో మీటర్ల వరకు ఉంటుందని, చిన్న ఎత్తిపోతల పథకాలకు సంవత్సరం పాటు నీరు అందుబాటులో ఉంటుందని, నది గర్భం సమీపంలో గల గ్రామాలలో భూగర్భ జలాలు అధికంగా పెరుగుతాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం భారీగా



అప్పులు చేసి ఖర్చు చేసినప్పటికీ ఆయకట్టు సృష్టించడంలో వైఫల్యం చెందిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో కూడుకున్న పనులు చేపట్టి అధిక ఆయకట్టు సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సమాంతరంగా చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కార్పోరేట్ కు దీటుగా మన పిల్లలు చదువుకోవాలని యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, మొదటి దశలో నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు. రైతుల సంక్షేమం దిశగా రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు బీమా, ఉచిత విద్యుత్ కు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని అన్నారు. మహిళలను సంపన్నులుగా చేసే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ పనులు చేపట్టామని, ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు, మండలాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటు, రైస్ మిల్లులో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఖమ్మం సిఇ ఓ.వి. రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఇర్రిగేషన్ కల్లూరు సర్కిల్ ఎస్ఇ జి.వాసంతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఇర్రిగేషన్ మధిర డివిజన్ ఇఇ సి.హెచ్. రామకృష్ణ, మధిర డిఇఇ వి. నాగ బ్రహ్మయ్య, సిరిపురం ఏఇఇ బి.శివ సాగర్, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.




# కులమతాలకతీతంగా సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే

మైనార్టీ క్రిస్టియన్ నియోజకవర్గ చైర్మన్ కారంగుల సుజిత్



**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి నియోజక వర్గ ఎ మ్మెల్యే మదన్మోహన్ రావు కులమతాలక తీతంగా సేవలందిస్తున్నాడని నియోజకవ ర్గ మైనార్టీ క్రిస్టియన్ చైర్మన్ కారంగుల సుజి త్ అన్నారు ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదే శాల మేరకు ఆయన నియోజకవర్గంలోని ఆయా చర్చిలకు వెళ్లి క్రైస్తవ సోదరులకు ఈస్టర్ కేకులనుఅందజేసిఈస్టర్ శుభాకాం క్షలు తెలిపారుఈ సందర్భంగా నియోజకవ ర్గంలోని వివిధ చర్చ్ ల పాస్టర్ల సంఘం స భ్యులు క్రైస్తవ కుటుంబాలకు శుభాకాంక్ష లు తెలిపిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు

# ఏదమినిస్ట్రీస్ లోఘనంగాఈస్టర్ ఆరాధన






**కామారెడ్డిజిల్లా /ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 20/ అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరి ధిలోనిగండిమాసానిపేట శివారులోగలఏద మినిస్ట్రీస్ లోఆదివారంఈస్టర్ ఆరాధన కా ర్యక్రమాన్ని క్రైస్తవ సోదరులు ఘనంగా ని ర్వహించారు దైవ సేవకులైనటువంటి బ్రదర్.శ్రీనివాసా చారి సిస్టర్.హెప్సిబా చారి బై బిల్ సూక్తులను చదివి వినిపించారు ఎల్లా రెడ్డి చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన దైవ సేవకులతో ఏద వర్షిప్ సెంటర్ కిటకిట లాడింది ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సూ చన మేరకుఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్ర శాంత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసికార్యక్రమానికి హాజరై బ్రదర్ శ్రీనివాస చా రి సిస్టర్ హెప్సిబాచారి లతోపాటు క్రైస్తవ సోదరసోదరీమణులకు ఈస్టర్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు

# రైలు కిందపడి వ్యక్తి మృతి



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్ )**

ఓదెల మండలంలోని పోత్కపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి సుదగోని తిరుపతి గౌడ్ మృతి చెందాడు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం పోత్కపల్లి గ్రామానికి చెందిన సుధగోని తిరుపతి గౌడ్ వయస్సు 50 సంవత్సరాలు కుల వృత్తి అయిన కల్లు గీత కార్మికుడిగా పని చేసేవాడు సుమారు 7 సంవత్సరాల క్రితం జీవన ఉపాధి కోసం హైదరాబాద్ కి వెళ్లి ప్రైవేట్ కంపెనీ లో సెక్యూరిటీ గార్డ్ గా పని చేశాడని తన చిన్న కూతురు వివాహానికి అప్పులు చేసినాడని పని చేయగా వచ్చిన డబ్బులతో తిరిగి అప్పులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుచు మనస్థాపం చెంది శనివారం రాత్రి పోత్కపల్లి రైల్వే స్టేషన్ సమీపములో సంఘమిత్ర ఎక్స్ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడని మృతుని భార్య సుధాగోని రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినంద నీయం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: కురుమ సాయిబాబా

**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 20/ అక్షరంన్యూస్:**

అగ్ని ప్రమాదాల నియంత్ర ణ ప్రతి ఒక్కరి బాధ్యత అనిఅగ్నిమాపక సి బ్బంది సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా అన్నారు ఆదివారం అగ్నిమాపక వా రోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయ న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సం దర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో అగ్నిమాపక సిబ్బంది సేవలను కొనియాడు తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయి న సిబ్బందికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించా రు వారోత్సవాలలో భాగంగా మండలంలో ఫైర్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన క ల్పించడం సంతోషకరమని అన్నారు ఎమ్మె ల్యే మదన్మోహన్ తరపునసిబ్బందికి ఆయ న ప్రత్యేక శుభాకాంక్షలుతెలిపారు ఈకార్య క్రమంలో అగ్నిమాపక సిబ్బందితదితరులు పాల్గొన్నారు



## నాగవెల్లి కుటుంబాన్ని పరామర్శించిన ఓసీపీ-1 ప్రాజెక్టు ఆఫీసర్





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 20 అక్షరం న్యూస్:**
ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు,సెంటినరి కానీకి చెందిన అడ్రియాల విటీసీ ఓవర్ మెన్ నాగవెల్లి సాంబయ్య మాతృమూర్తి గట్టమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఓసీపీ-1 ప్రాజెక్టు ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ ఆదివారం పరామర్శించారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులుకుమారులు నాగవెల్లి మొగులయ్య,సాంబయ్య, రుద్రయ్య, రవీందర్ లను సీనియర్ జర్నలిస్ట్ పివి రావు సీనియర్ ఎస్ అండ్ పీసీ సూదుల ఐలయ్య, తన్నీరు ప్రదీప్,పుట్ట రాజయ్య పరామర్శించారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నాయకులు చేరిక..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీ చెందిన 15 మంది పట్టణానికి చెందిన ముస్లిం యువకులు కాంగ్రెస్ పార్టీలోకి వారిని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తల్లాడ పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు బి ఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీకి రావడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి యువకులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఉపయోగపడతారని రాబోయే రోజుల్లో మీరందరూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను మీ కుటుంబ సభ్యులకు మరియు ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపితం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు ముస్తఫా,యాకుబ్ పాషా, నన్నేసా, షబ్బీర్ షాష ఆర్.ఎం.పి,నాగులుమీరా,మదర్సా, కాసిం, నాగుల జానీ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన.. తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన యలమంచి వెంకటేశ్వర్లు-విజయలక్ష్మి దంపతుల కుమారుడు చిరంజీవి యలమంచి శివకృష్ణ వివాహ నిశ్చితార్థ వేడుక వధువు తేజస్వితో ఖమ్మం కొత్తగూడెం రోడ్డులో గల శ్రీ లక్ష్మి చంద్ర ఏసి గార్డెన్స్ నందు ఆదివారం ఉదయం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై కాబోవు నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలినీ ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ యువజన నాయకులు పేరసాని నరసింహారావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## ఎల్ఐసి డి వో ను సన్మానించిన వాకర్స్ అసోసియేషన్



**జ్యోతి నగర్. ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం ఎల్ఐసి బ్రాంచ్ లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా పాలసీలు చేసిన రమణ రెడ్డి ని ఎన్ టి పి సి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఎన్టిపిసి స్కూల్ ఆవరణలో ఆదివారం ఉదయం ఘనంగా సన్మానించారు. రామగుండం ఎల్ఐసి బ్రాంచ్ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో డెవలప్మెంట్ ఆఫీసర్ రమణారెడ్డి 800 పాలసీలు చేసి బ్రాంచ్ పరిధిలో ఉత్తమ డి ఓ గా ఎంపికైనాడు ,ఈ సందర్భంగా ఆదివారం ఉదయం జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ గ్రౌండ్ మైదానంలో వాకర్స్ అసోసియేషన్ నాయకులు భాను ప్రసాద్, శ్రీనాథ్ టీవీఎస్ రవి ఎల్ఈడీ నారాయణ శ్యామ్ సంజీవరెడ్డి మల్లేశం తో పాటు పలువురు వాకర్స్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పేద ముస్లింల సంక్షేమం కోసమే

# వక్ఫ్ సవరణ బిల్లు



### అంబేద్కర్ నిజమైన వారసుడే నరేంద్ర మోడీ
### అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి
### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్20 అక్షరం న్యూస్**
దేశంలోని పేద ముస్లింల సంక్షేమాన్ని కాక్షించి కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు చేసిందని కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకంగా ఎంఐఎం ఏర్పాటు చేసిన మీటింగ్కు కాంగ్రెస్ సీఎం రేవంత్రెడ్డి కర్మ, కర్త, క్రియ అని ఆరోపించారు పేద ముస్లింల పొట్టకొట్టేందుకు బడాచోర్లంతా కలిసి మీటింగ్ పెట్టారని దుయ్యబట్టారు దేశంలో మత కల్లోలాలను సృష్టించేందుకు కాంగ్రెస్ ఎంఐఎం పార్టీలు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో జరిగిన ఓ వివాహ వేడుకలో ఆయన ఆదివారం పాల్గొన్నారు స్థానిక సిరి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తన పిల్లలను తానే తినే విష సర్పం అతి డెంజరస్ పార్టీ ఎంఐఎం అని విమర్శించారు. వక్ఫ్ బోర్డు భూములతో పేద ముస్లింలకు ఏమైనా న్యాయం జరిగిందా సవరణ బిల్లుతో అక్రమంగా సాధీనం చేసుకున్న భూములు, ఆస్తుల బండారం బయటపడుతాయని భావించి బడాచోరులంతా కలిసి మీటింగ్ ఏర్పాటు చేసి మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు.అంబేద్కర్ నిజమైన వారసుడే.. నరేంద్ర మోడీ.. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లుతున్నదే బీజేపీ అని, అంబేద్కర్కు నిజమైన వారసుడు నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే ఏటా లక్షా 25వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర సర్కారు కృషి చేస్తుందని చెప్పారు. అంబేద్కర్ పేరును ఉచ్చరించే అర్హత కూడా ఒవైసీకి లేదని అంబేద్కర్ అవమానించే పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ పాత బస్తీలో ఎప్పుడైన అంబేద్కర్ జయంతి, వర్థంతి కార్యక్రమాలు చేపట్టిందా ఎక్కడ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించారా? చెప్పాలని డిమాండ్ చేశారు

టైటిల్ లేని పాపర్టీస్ వక్ఫ్ బోర్డుయేనటా..?.. టైటిల్ లేని పాపర్టీస్ అన్నీ వక్ఫ్ బోర్డుయేనటా దేశంలో 8లక్షల ఎకరాలు రూ.10లక్షల కోట్లకు పైగా ఆస్తులున్నాయని, వక్ఫ్ఆస్తులపై ఏటా రూ.12వేల కోట్లకు పైగా ఆదాయం వస్తున్న ఆ సొమ్మునంతా పేద ముస్లింలకు పంచకుండా బడాచోరులు మింగుతున్నారని దుయ్యబట్టారు తెలంగాణలో 77వేల ఎకరాల భూమి వక్ఫ్? బోర్డు ఆదీనం ఉందని, ప్రతి సంవత్సరం రూ. 1000 కోట్ల ఆదాయం వస్తుందని, ఏ పేద ముస్లిం కుటుంబాలకు ఇచ్చారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లిం సమాజాన్ని తప్పు దోవ పట్టించి పబ్బం గడుపుకుంటారని, వక్ఫ్ ఆస్తులను అనుభవిస్తున్న బడాచోర్ల బండారం త్వరలోనే బయట పడుతుందని హెచ్చరించారు.అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి. అకాల వర్షాలు, వడగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట దెబ్బతిని రైతులంతా అల్లాడుతుంటే రైతులను ఆదుకోవాల్సిన సీఎం రేవంతరెడ్డి అప్పుల వేట కోసం జపాన్ పర్యటనకు వెళ్లారని విమర్శించారు. కాలయాపన చేయకుండా నష్టపోయిన రైతాంగానికి ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి, పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, కందుల సంధ్యారాణి, ఠాకూర్ రాంసింఫ్, పల్లె సదానందం, పర్వ సమ్మయ్య, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, మౌఠం నర్సింగం, జంగా చక్రధర్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, ఠాకూర్ కిశోర్ సింగ్, ఠాకూర్ క్రాంతి సింగ్, ఫహీం తదితరులు పాల్గొన్నారు.

# వక్స్ బోర్డ్ చట్టాన్ని తక్షణమే ఎత్తివేయాలి..

### నల్ల చట్టాలతో ప్రజల ఆస్తులను దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వం..
### తల్లాడలో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /తల్లాడ (అక్షరంన్యూస్ )**
దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని తక్షణమే ఎత్తివేయాలని తల్లాడ అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా నూతనంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని ఎత్తివేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ముస్లిం మైనార్టీలు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు జెండాలతో ఆదివారం తల్లాడలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట లాల్, కాంగ్రెస్ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, సిపిఎం నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, అయినాల రామలింగేశ్వర రావు, నల్లమోతు మోహన్ రావు, ముస్లిం మైనార్టీ నాయకులు హాజరయ్యారు. ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. మస్తాన్ అధ్యక్షతన జరిగిన సభలో వారు సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని నల్ల చట్టాలతో ప్రజల ఆస్తులను దోసుకుంటుందని విమర్శించారు. ముస్లిం మైనార్టీలకు చెందిన ఆస్తులను దోచుకునేందుకు నూతన చట్టాలను తీసుకువచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను రద్దు చేయకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాల వలన సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసుఫ్, సదర్ మస్తాన్, నాయర్ సదర్ షేక్ మెహరాజ్, ముస్లిం మైనార్టీల నాయకులు షేక్ పాషా, అక్బర్, కాజా మియా, మైబు, బేగు నాగుల్ మీరా, అజిత, నిజాం, సలీం, సిలార్, మున్నా, డాక్టర్ సైదా, పాల్గొన్నారు.






# విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించటానికే మోడల్ ఎంసెట్..

### పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని తట్టుకొని విజయాలను సాధించాలి........
### జిల్లా వ్యాప్తంగా మోడల్ ఎంసెట్ నీట్ విజయవంతం..
### ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నేత భాగం..
### ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)**
పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని తట్టుకొని విజయాలు సాధించాలని మోడల్ టెస్టుల ద్వారానే విద్యార్థుల్లో మానసిక ధైర్యం పెరుగుతుందని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయా నాయకులు భాగం హేమంతరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మోడల్ నీట్ మరియు మోడల్ ఎంసెట్ పరీక్షను నిర్వహించారు. జిల్లా కేంద్రంలో స్థానిక డాక్టర్స్ అకాడమీ లో మోడల్ నీట్ ఇంజనీరింగ్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంనీ ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు భాగం హేమంతరావు, హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాల న్నారు. మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థు లకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని, అదే విధంగా మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తా యని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్, నీట్ పరీ క్షల్లో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఉండడానికి, ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో 26 సంవత్సరాలుగా మోడల్ ఎంసెట్, నిర్వహిస్తున్నారని తెలిపారు.నీట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్షలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలో అనేది ఉపయోగమన్నారు.

వీట న్నింటికై ఒక అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో మోడల్ పరీక్షలను నిర్వహిస్తు న్నామని, విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని వారు అన్నారు.ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ. మాట్లాడుతూ విద్యార్థుల విజయమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ఒత్తిడిని తట్టుకొని విజయాలు సాధించాలన్నారు సమాజంలో పోటీ పెరుగుతుందని పోటీకి తగ్గట్టుగా ఇష్టపడి కష్ట పడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని ఓడిపోయామని క్రుంగి పోవద్దని ఓటమి రేపటికి విజయానికి నంది పలుకుతుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అకాడమీ ప్రిన్సిపాల్ ప్రసాద్. ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శిలు నాగులమీరా, శివ నాయక్ జిల్లా నాయకులు. ఉస్మాన్ ప్రతాప్ రాకేష్ రోహిత్ రాహుల్ గోపి తదితరులు పాల్గొన్నారు.









# మియాపూర్ ఆర్బీఆర్ కాంప్లెక్‌లో చలివేంద్రం ఏర్పాటు

## ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్

**మియాపూర్ డివిజన్ ఏప్రిల్ 20 అక్షరం ప్రతినిధి**
మియపూర్ డివిజన్ పరిధిలోని ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ నందు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్. సమాజం కోసం, సామాజిక సేవలో ఎల్లప్పుడూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ముందుంటారని కొనియాడారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ బండి రమేష్ ని, జగదీశ్వర్ గౌడ్ ని శాలువాతో సన్మానించారు. సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక హితకార్యాలు నిర్వహించారు. చలివేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుక్స్, జియోమెట్రీ బాక్స్ పంపిణీ, వృద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాలకు ఆహార మరియు ఫలాల పంపిణీ, వికలాంగులకు స్పెషల్ ఆర్టికల్స్, ఉచిత మెడికల్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు, ఉచిత కంటి పరీక్షలు, మందుల పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళల సన్మానాలు, యువత కోసం స్పోర్ట్స్ కిట్ల పంపిణీ మరియు పోటీల నిర్వహణ,పేద విద్యార్థుల ఫీజు సహాయం, గ్రేస్ ఆర్ఫనేజ్ వారికి అన్నదానం, ఉచిత మందుల పంపిణీ, పండ్లు పంపిణీ వంటి చాలా కార్యక్రమాలు నిర్వహించాం అని గుర్తుచేశారు. ఇలాగే ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు. సామాజిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలు సైతం చాలా చురుకుగా పాల్గొంటున్నారని యలమంచి ఉదయ్ కిరణ్ ని అభినందించారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చలివేంద్రం కి సహకరించిన రబీఆర్ యాజమాన్యం భాస్కర్ గౌడ్,శేఖర్ మరియు రెసిడెంట్స్ అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఓం ప్రకాష్ గౌడ్, వీరేంద్ర గౌడ్, నల్లా సంజీవ్ రెడ్డి, సునీతారెడ్డి, రోజా, భాస్కర్ గౌడ్, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్, మన్నెపల్లి సాంబశివరావు, శేఖర్, కేవీ రావు, రాంచందర్, విజయ్ ముధిరాజ్, అశోక్ గౌడ్, భరత్, వెంకటేశ్వరరావు, కృష్ణ, జి. కృష్ణ, సాంబశివరావు, శ్రీనివాసులు, సత్యమూర్తి, సతీష్, శ్రీరామ్, వంశీ, సుబ్బా రాయుడు, సుబ్బా రెడ్డి, వీరబద్రరావు, సత్య రెడ్డి, మన్నెపల్లి సమాశివరావు, రవి కుమార్, రాంబాబు, శ్రీకాంత్, యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు శరత్, వంశీ, వినోద్, ప్రణో చాయెన్, ప్రణో చౌదరి, శరత్, వంశీ, వినోద్, వినోద్ సి. శివ, ధర్మ, భార్గవ్, అభిజిత్, రాజేష్, బాలు, వంశీ, భార్గవ్, రాజేష్, బాలు, మధు, నాని, యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సృష్టికర్త రాజసువార్త మినిస్ట్రీ

### ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు..
### క్రైస్తవ సోదరులు..భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు..
### కార్యక్రమంకు పలువురు నాయకులు హాజరు...





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /తల్లాడ అక్షరంన్యూస్)**
తల్లాడ మండల కేంద్రంలో పాస్టర్ పరంజ్యోతి అజయ్ బాబు, విజయ్ బాబు, కన్నబాబు వారి అధ్యక్షతన ఆ సంఘ విశ్వాసుల సమక్షంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు సర్వ మానవాళి కోసం తన సర్వస్వాన్ని కోల్పోయి చివరకు తన ప్రాణాన్ని కూడా పెట్టి,నేడు తిరిగి లేచి, క్రీస్తు పూర్వం క్రీస్తు శకం అన్న విధానానికి నాంది పలికారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకటలాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్,రాయల రాము, నాయకులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, జి వి ఆర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభాకర్ కి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పరామర్శ...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్ గత వారం రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఖమ్మంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు.విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు స్థానిక ఆ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన వైద్య పరమైన కొన్ని సలహాలు చేశారు. మంచి వైద్య సదుపాయం అందించాలని వైద్యులను ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ యువజన నాయకులు పేరసాని నరసింహారావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,లక్ష్మణ్

## ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి ప్రథమ వర్ధంతికి హాజరై నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..



**భద్రాద్రి కొత్తగూడెం / ఇల్లందు / ఏప్రిల్ 20 / అక్షరం న్యూస్ –**
ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం కోయగూడెంలోని ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి కోరం పుల్లయ్య చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిలతో కలిసి కొరం కనకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో...: కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కానుగుల రాధాకృష్ణ, పలు ప్రజా సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైరా బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం..

### 118 నెలలుగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిపిఎం..
### వేసవి కాలంలో బీపీ, షుగర్ పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలి..
### వైద్య బృందం చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు.



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /వైరా (అక్షరంన్యూస్)**
సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే బోడేపూడి కళానిలయం వైద్య శిబిరాన్ని ఆదివారం 118వ నెల విజయవంతంగా నిర్వహించారు. వైరా పట్టణ సిపిఎం పార్టీ బోడేపూడి వైద్య శిబిరం ద్వారా గత 118 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. ఆదివారం బోడేపూడి వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. 118 నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా హాజరు కావడం, ఉదయం 6 గంటల నుండే వాలంటీర్లు నిబద్ధతతో పని చేయటం వలన బోడేపూడి వైద్య శిబిరం విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత పెరుగుతున్నదని బీపి, సుగర్,గుండె, ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఎక్కువగా తిరగవద్దని, రోజువారీగా తగినన్ని చల్లని మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వేంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, పాసంగులపాటి చలపతిరావు, ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన తాజా మాజీ సర్పంచ్




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 20 అక్షరం న్యూస్:**
రామగిరి మండల నాగేపల్లి గ్రామంలోని ఎక్స్ రోడ్డు వద్దఅడప మహేష్ కీర్తి చేసులైన వాళ్ళ అమ్మానాన్న కుమారుడైన అడప లలిత ఓదెలు, అడప సూరజ్ జ్ఞాపకార్థం ఆదివారం ఉచిత అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్ ప్రారంభించడం జరిగింది. వేసవిలో ప్రయాణి కులకు దాహార్తి తీర్చుడానికి వేడిని తగ్గించడానికి అంబలి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాగేపల్లి ఆలయ కమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గద్దల శంకర్, అడప సుధాకర్ నిమ్మల సారయ్య, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చైతన్యపురి కాలనీలో బొడ్రాయి ఉత్సవం పోచమ్మ బోనాలు లో పాల్గొన్న మనాలి ఠాకూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
చైతన్యపురి కాలనీలో శనివారం రాత్రి జరిగిన భోడ్రాయి పోచమ్మ బోనాల మహోత్సవంలో, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి గౌరవనీయులు శ్రీమతి మనాలి ఠాకూర్ కందుల సతీష్ జిల్లా అధికార ప్రతినిధి మాజీ కార్పొరేటర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ అమ్మవారి పూజలో పాల్గొని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించారు. భక్తులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి, ప్రాంత, ప్రజలకు శాంతి, ఐక్యం మరియు అభివృద్ధి కలగాలని ప్రార్థించారు.తదుపరి వారు మాట్లాడుతూ, పోచమ్మ బోనాలు మన సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. మహిళల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలు అందరూ సమిష్టిగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోకన్నూరి శంకర్, మహమ్మద్ గౌస్, చైతన్యపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు యూత్ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, పోచమ్మ అమ్మవారిని ఘనంగా దర్శించుకున్నారు. మహిళా సంఘాలు, యువత, స్థానిక నాయకులు కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చురుకుగా పాల్గొన్నారు.ప్రత్యేక ఆకర్షణగా మంగళవాద్యాలు, జాతర సాంప్రదాయాలు, మహిళల బోనం ఊరేగింపు భక్తి శ్రద్ధలతో సాగాయి.శ్రీమతి మనాలి ఠాకూర్ కాలనీ వాసులతో మమేకమై, వారి అభ్యర్థనలు, సమస్యలు వినారు. ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రతిసారీ వారి సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్నారని వారు హామీ ఇచ్చారు.

## కోటపాడు లో షేక్ ఆరీఫ్ కుమార్తెను ఆశీర్వదించిన.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)**
రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ ఆరీఫ్ కుమార్తె వివాహ సందర్భంగా కోటపాడు లోని వారి నివాసానికి వెళ్లి కుమార్తె రెహానా ను ఆశీర్వదించి ఈ సందర్భంగా షేక్ ఆరీఫ్ కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య బాలాజీ, స్థానిక నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు, సుధాకర్, అరివికట్ల సుధీర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎస్.కే ఇమామ్ భాయ్, ఉమ్మినేని కృష్ణ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమ్మె



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 20 అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్రం లోని 12 విశ్వ విద్యాలయాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జైఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కో ఆర్డినేటర్స్ పిలుపు మేరకు శనివారం నుంచి మొదలైన నిరవధిక సమ్మెను ఆదివారం అయినా కూడా రెండోవ రోజు కొనసాగింది. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ తాము కోరుతున్న న్యాయబద్ధమైన డీమాండ్ ను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తాము అన్ని విద్యార్హతలు కల్గి ఉండి, ఎన్నో ఏళ్లుగా కళాశాలలో పని చేస్తున్నామని, మా సేవలను గుర్తించి, మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని,రెగ్యులరైజ్ ఆలస్యం అయ్యే పక్షంలో ఉద్యోగ భద్రతతో కూడిన బేసిక్, డి ఏ, హెచ్ ఆర్ ఏ, మూడు శాతం అన్యువల్ ఇంక్రీమెంట్ అమలు చేయాలని కోరుతూ ఈ నిరవధిక సమ్మెను కొనసాగించడం జరిగింది.

# కార్మిక వర్గాన్ని బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్

# బిజెపి సర్కారు తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాలని తీవ్రతరం చేద్దాం!




## 139వ "మే డే" ను జయప్రదం చేయండి.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 జిల్లా అక్షర న్యూస్**

అంతర్గాం మండల కేంద్రం లోనీ అంబేద్కర్ సెంటర్ లో భారత కార్మిక సంఘాల సమస్య (ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో ఆదివారం 139 వ మేడే వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణలి మాట్లాడుతూ ... బిజెపి ఆర్ఎస్ఎస్ సర్కార్ కార్మిక వర్గం తో పాటు వివిధ రంగాలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని పైగా తమ న్యాయమైన సమస్యల పై పోరాడే ప్రజల్ని, కార్మికుల్ని, రైతుల ను అణిచివేతకు గురిచేస్తుందని ప్రశ్నించే గొంతుల పై హిందుత్వ మతోన్మాద సర్ సర్కార్ ఫాసిస్టు చర్యలు కొనసాగిస్తుందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 49 లేబర్ చట్టాలను నాలుగు కోడలుగా కుదించి కార్మికులను బడ పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టే కొర్పొరేట్లకు ఒడిగట్టిందన్నారు. ఈ 139వ మే డే సందర్భంగా ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా లేబర్ కోడ్లు రద్దుచేసి గత కార్మిక చట్టాన్ని కొనసాగించాలని, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడి ని తప్ప గ్లోబల్ శ్రమశక్తిని కాదని తదితర డిమాండ్స్ కోసం 139 మే డే ప్రత్యేకంగా ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కనీస వేతనము నెలకు 26000 ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా నాయకులు ఎడ్ల రవికుమార్, కొల్లూరి మల్లేష్, బొంతు ఆనంద్, సమ్మెట తిరుపతి,రమేష్, సారయ్య, నల్ల తీగల రమేష్, ఆలకుంట మల్లేష్, దండు కుమార్, ఆలకుంట దేవయ్య, నసీరుద్దీన్, యు సారయ్య. తదితరులు పాల్గొన్నారు.

## తిలక్ నగర్ డౌన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద "సింగరేణి ప్రజా పార్కు"ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29**

జిల్లా అక్షర గోదావరిఖని తిలక్ నగర్ డౌన్ లో. గతంలో ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆవరణలో ఆదివారం పార్క్ ప్రారంభించారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం ఏరియా 1 జిఎం డి. లలిత్ కుమార్ చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్బంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు పార్కులో మొక్కలను నాటడం జరిగినది. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు గౌరవ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తిలక్ నగర్ కాలనీ వాసుల కోరిక మేరకు సింగరేణి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో సుమారు 25 లక్షల వ్యయంతో సింగరేణి ద్వారా "సింగరేణి ప్రజా పార్కు" ను 3నెలలలో తక్కువ కాలంలో ఏర్పాటు చేసుకోవటం జరిగిందని అన్నారు. దీని ద్వారా కాలనీలలో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాడుతుందని అన్నారు. అదేవిధంగా రామగుండం ఇండస్ట్రియల్ ఏరియా కాబట్టి గోదావరిఖని సింగరేణి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గోదావరిఖని నగర అభివృద్దే ధ్యేయంగా సింగరేణి మరియు రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సింగరేణి సి. యస్. ఆర్ నిధులచే అనేక అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఏం గోపాల్ సింగ్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, సీనియర్ పిఓ హనుమంతరావు, నాయకులు మహంకాళీ స్వామీ, బొంతల రాజేష్ పెద్దేల్లి ప్రకాష్, ముస్తఫా, పొలసాని శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఎన్టీఆర్ బొమ్మ వద్ద నుండి సింగరేణి ఆసుపత్రి వద్ద వరకు రోడ్డు వెడల్పు పనులు వెంటనే పూర్తి చేయాలి.

-

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ. త్వరలో కలెక్టర్ ను కలవనున్న బస్తీ వాసులు.**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్.**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 20 / అక్షరం న్యూస్ -** గత మూడు సంవత్సరాల నుండి రోడ్డు వెడల్పు పేరుతో సింగరేణి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఎన్టీఆర్ బొమ్మ వరకు రోడ్డు వెడల్పు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అట్టి రోడ్డు పనులను గత మూడు సంవత్సరాల నుండి నత్త నడక నడుస్తూ రోడ్డుకి ఇరువైపులా తవ్వేసి ఎవరికీ పట్టనట్లుగా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారనీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయని దానివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు వెడల్పు చేసి రోడ్డును అభివృద్ధి పరచాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక హనుమాన్ బస్తి సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి రోడ్డు వెడల్పు పేరుతో ఇండ్ల ముందు దుకాణాల ముందు ఎక్కడబడితే అక్కడ తవ్వేసి పనులు మరమ్మత్తులు చేయకుండా ఆపు చేయడం వల్ల బస్తీలకు వెళ్లే అవకాశం లేదని గుంతలు గుంతలు గా ఉండడం వల్ల ఆటోలు వాహనాలు తిరగలేని స్థితి ఉందని ఆక్సిడెంట్లు కూడా అవుతున్నాయని ప్రమాదాలు జరిగిన తర్వాత రోడ్డు వెడల్పు పనుల వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో వెంటనే రోడ్డు వెడల్పు చేసి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. పనులు వెంటకే ప్రారంభించక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు . త్వరలోనే సంబంధిత ప్రజలను తీసుకొని కలెక్టర్ వద్దకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు శాఖ కార్యదర్శి గుగులోత్చక్రం నాయకులు గిరి అల్తాఫ్ బాబురావు , గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మాజీ మంత్రివర్యులు కోప్పుల ఈశ్వర్ కి రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదు కనకదుర్గ దేవాలయంలో మాజీ మంత్రికి పూల బోకే అందించారు. కోప్పుల ఈశ్వర్ గారు నిండు నూరేళ్ళు ఆయుర్ ఆరోగ్యం తో జీవించాలని కోరుకంటి చందర్ అకాక్షించారు. మాజీ తెలంగాణ హౌజింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామ్మెదర్ మాజీ కార్పోరేటర్ పెంట రాజేష్ దేవరాజు ఉన్నారు.

## యాదవ సంఘం కులస్తుల నూతన కమిటీ నియమకం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లక్ష్మి పురం, ఎల్కల పల్లి గేట్, 14వ డివిజన్ ప్రాంతంలో. ఆదివారం శ్రీ కృష్ణ జై రామ యాదవ సంఘం కులస్తుల నూతన కమిటీ నియమగం జరిగింది. యాదవ సంగం అధ్యక్షులు గా ఏకగ్రీవంగా కేశవేనా శ్రీనివాస్ యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదవ కులస్తులు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానం చేశారు. యాదవ పెద్ద గొల్ల మెండే ఐలయ్య పెద్ద కుర్మా కోరే కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. నూతన యాదవ సంఘం కమిటీగౌరవ అధ్యక్షులు మెండే పోచయ్య అధ్యక్షులు (ప్రెసిడెంట్) కేశవేణి శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ దబ్బేట సంతోష్ వేల్పుల అజయ్ కోశాధికారి కేశవేణి వెంకటేష్ సెక్రటరీ కొండఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ మోత్కు సంజీవ్, కె రాకేష్ నియమితులయ్యారు. ముఖ్య సలహా దారులుగావేల్పుల రాజయ్య దబ్బేట మల్లేష్ సందనవేణి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుఅట్లా ధర్మయ్య రేషవేణి సంతోష్ దాడి రాకేష్ కోరే అజయ్ కేశవేణి అజయ్ నంది శ్రీనివాస్ దాడి శ్రీనివాస్ నరిగే సదానందం కొండా బాలరాజు సందనవేణి అశోక్ దబ్బేట నరేష్ నంది రమేష్ మొగిలి లక్ష్మణ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం కులస్తుల సభ్యుల అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## గోదావరిఖనిలో చంద్రబాబు జన్మదినోత్సవం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

గోదావరిఖనిలోని టిడిపి కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేషన్ అధ్యక్షుడు కోటగిరి పాపయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే గోదావరిఖని బస్టాండ్ డిపో పరిధిలోని. వెంకటేశ్వర్ల టెంపుల్ లో చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యక్ష పూజలు అర్చన చేయించారూ. అలాగే పాపయ్య మాట్లాడుతూ 75 జన్మదిన సంవత్సరాలు అడుగుపెడుతున్న గాని ఇప్పటికీ యువ నాయకుడిగా అదే జోరు అదే ఉత్సాహం చంద్రబాబు నాయుడు పరిపాలనని అభివృద్ధికి నిదర్శనం మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని వారు కోరడం జరిగిన.. మాజీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి సంఘపు రాజు మాట్లాడుతూ . చంద్రబాబు నాయుడు అంటేనే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని ఇప్పటికీ పార్టీని పరుగులు పెట్టించడంలో నిదర్శనమని అలాగే తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం తీసుకు రావడంలో చంద్రబాబు నాయుడు బలమైన నాయకత్వాన్ని ఇవ్వాలని కోరుతూ. జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలోని టీఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ఎండి వాజిద్ గుండబోయిన ఓదేలు. చిటికెలో రాజలింగం. నారి. అజయ్. రమేష్ దళితులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో అల్లం వినోద్ రెడ్డి కుమారుడు వేడుకలు .... అన్నదాన కార్యక్రమం



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 20 అక్షరం న్యూస్**

సామాజిక సేవకుడు, విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి కుమారుడు అల్లం వినయ్ రెడ్డి 25 వ జన్మదిన వేడుకలు కరీంనగర్లో ని ఓ అనాధాశ్రమంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధాశమంలో అల్లం వినోద్ రెడ్డి తమ కుమారుని జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి అనాధ పిల్లలకు సీట్లు పంపిణీ చేశారు. అనంతరం చికెన్ తో కూడిన భోజనం అనాథ పిల్లలకు అందజేశారు. తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అల్లం వినోద్ రెడ్డి పేర్కొన్నారు. సేవ కోసం పరితపించే తాను తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా అనాథల మధ్యల ఈ వేడుకలు నిర్వహించుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# బొమ్మినేని హాస్పిటల్ సీజ్

.... ఆస్పత్రి నిర్వహణలో అనేక లోపాలు

.... ఆగ్రహం వ్యక్తం చేసిన డిఎం అండ్ హెచ్ వో అన్న ప్రసన్నకుమారి



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి గారు బొమ్మినేని హాస్పటల్ ను తనకి నిర్వ హించినారు. ఈ హాస్పిటల్ నందు చాలా లోపాలను గమనించడం జరిగింది. సంతానా సాఫల్యత హాస్పటల్ అని బోర్డు కలదు కానీ ఆ ఆ సర్వీస్ చేయటకు పర్మిషన్ లేదు. డాక్టర్ షాహిన్ పేరు హాస్పిటల్ డాక్టర్ ఇన్చార్జిగా నమోదు కాగా ఆమె అందుబాటులో లేదు. వై రమేష్ బాబు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కూడా అందుబాటులో లేదు. కన్సల్టెంట్ డాక్టర్స్ గా రిజిస్ట్రేషన్ కానీ డాక్టర్ల పేర్లు బోర్డుపైన ప్రదర్శించారు. వారు డాక్టర్ సుప్రియ, డిజిఓ, డాక్టర్ బి దుర్గారాణి, డిజిఓ, డాక్టర్ వివేక్ లాప్రోస్కోపిక్ సర్జన్, అదే విధంగా రిజిస్టర్ అయిన స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ లు కాకుండా వేరే సిబ్బంది పని చేయు చున్నారు. డా. దుర్గా రాణి పైన సి.ఏం ఆర్. ఎఫ్. రి ఇంబర్స్ మెంట్ దుర్వినియోగ పరిచినట్టు అభియోగం గల శ్రీ సాయి ఆసుపత్రి అధినేత. వారే మళ్ళీ కన్సల్టెంట్ డాక్టర్ గా పనిచేయుచున్నారు. ఈరోజు ఒకరికి ఆ డాక్టరే సంతానం కాకుండా ఆపరేషన్ చేసినట్టు రికార్డులలో కలదు. కానీ ఆస్పత్రి డాక్టర్ కూడా అందుబాటులో లేదు. ఈ లోపాలను గుర్తించి ఆ అస్పత్రి యొక్క ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ సస్పెండ్ చేయడం జరిగినది.

## జాతీయ యాదవ హక్కుల పోరాట సమితియువత రాష్ట్ర అధ్యక్షులుగా పెగడ రమేష్



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 20 అక్షరం న్యూస్**

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితియువత రాష్ట్ర అధ్యక్షులు గా పెగడ రమేష్ ను నియమించినట్టు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ తెలిపారు హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సమితి రాష్ట్ర ప్లీనరీ జరిగిన సమావేశంలో ప్రకటించారు బీసీ కులాలను రాజకీయ చైతన్యం వైపు మళ్లించాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ సూచించారు బీసీల్లో అత్యధిక జనాభా కలిగిన యాదవులు కురుమలకు రాజకీయాల్లో రాణించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా రమేష్ తన నియామకం కు సహకరించిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాములు యాదవ్, సమితి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గౌడ కులస్తులు పెద్ద ఎత్తున పోచమ్మ తల్లికి బోనాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఉదయమే కుటుంబ సభ్యులతో డప్పు చప్పులతో గోదావరిఖని చౌరస్తా వద్ద ఉన్న పోచమ్మ గుడికి ర్యాలీగా తరలివచ్చారు. కోరిన కోరికలు తీర్చాలని పోచమ్మ తల్లికి మేక, గొర్రె పొట్టేళ్లతో మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గున్నాల శ్రీధర్ గౌడ్, కోడూరి రవి గౌడ మాచిడి సంతోష్ గౌడ్ మహేందర్ గౌడ్ కుమార్ గౌడ్ జనార్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని మృతి

### – మృతదేయానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 20 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వీర అభిమాని చిప్ప సంపత్ శనివారం అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందగా ఆదివారం బేగంపేట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంత్యక్రియలో పాల్గొని కీర్తిశేషులు చిప్ప సంపత్ మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బేగంపేట గ్రామంలో చిన్నప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ అంటే సంపత్ కు చాలా అభిమానం ఉండేది ప్రతి కాంగ్రెస్ పార్టీ



కార్యక్రమాల్లో చాలా చురుకుగా వ్యవహరించి రాత్రి పగలు చాలా కష్టపడి పని చేసేవారు తనకున్న ఆటో తో ఎన్నో సమావేశాలకు ముందుండేవారు గుర్తు చేసుకున్నారు. ఒక సందర్భంలో వైస్ రాజశేఖరరెడ్డి పాదయాత్రలో భాగంగా బేగంపేట ఎక్స రోడ్ నాగెపల్లి మీదుగా వెళుతున్నప్పుడు సంపత్ రాజశేఖరరెడ్డి వాహనం ముందు పడుకొని మా బేగంపేట గ్రామానికి రావాలని కోరారు రాజశేఖరరెడ్డి మన శ్రీధర్ బాబు వస్తె నేను వచ్చినట్టే అని నవ్వుతూ సమాధానం ఇచ్చారు. అంతటి వీరాభిమాని ఇక లేడాని కన్నీటి పర్యమయ్యారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపు, మాజీ ఎంపీపీ నీరజ – తులసి రాం గౌడ్, బేగంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరి కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందేల కుమార్, కొత్తూరు మోహన్, తీగల రాజమల్లు, మాదాసి శ్రీనివాస్, శ్రీరాముల కుమార్ యాదవ్, బుర్ర సతీష్, అంకతి కుమార్, కెక్కర్ల శ్రీనివాస్, దయ్యాల సథి, బొజ్జ రామ్మూర్తి, గంథం రమేష్, ఆడెపు మొగిలి, మాదాసి రాజమల్లు, జట్ట వేన రంజిత్, మాదాసి సదానంద, యువజన కాంగ్రెస్ నాయకులు రంగం దశరథం, సందేల శ్రీనివాస్, మహేష్ నాగవెల్లి, శ్రావణ్ సుద్దాల కిరణ్, సుద్దాల కుమార్, కెక్కెర్ల సతీష్ మాదాసి సంజీవ్ లక్కర్తి శ్రీనివాస్, రేగళ్ల లక్ష్మణ్ గాజుల అరుణ్ గర్రెపల్లి ప్రశాంత్, మాదాసి సతీష్, ఆరేంద రాజు కట్కూరి కుమార్, అజ్జు మరియు బేగంపేట ఆటో యూనియన్ నాయకులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## మద్దినేని స్వర్ణకుమారి కుటుంబానికి ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)**



ఖమ్మం: కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి తోటి కోడలు కొల్లు కళావతి ఇటీవల అనారో గ్యంతో మృతి చెందగా.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కళావతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాలకు ఎస్టి రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే..



## ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ప్రాగణం నందు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ వేడుకల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. వారితోపాటు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తో కలిసి బంజారా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు 1975 కు ముందు లంబాడీలకు ఎస్టి రిజర్వేషన్ లేదని, స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ తో మాట్లాడి లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని చెప్పారు బంజారాలు భాష, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడి భావి తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి నాయకులు నూకల అభినవ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష్, పి రఘువీరారెడ్డి, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, భానోత్ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించి.. నూతన వస్త్రాలను బహుకరించిన.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కార్యాలయం





**ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలో విత్రృతంగారాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటించి, పలు శుభకార్యాలకు హాజరయ్యారు. ఆదివారం తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో పూనాటి శ్రీను కుమారుని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా అన్నారుగూడెం గ్రామంలో షేక్ యాకుబ్ పాష కుమార్తె ఓనీల అలంకరణ వేడుకలో పాల్గొని నూతన వస్త్రాలను బహుకరించి చిన్నారిని ఆశీర్వదించారు. పాత మిట్టపల్లి గ్రామంలో పోట్రు రామారావు కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని పెండ్లి కుమారుని ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఆ గ్రామంలో ఎముకపాటి దర్గయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వస్త్రాలను బహుకరించి పెండ్లి వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రు నరసింహారావు, దుండేటి కేశవరెడ్డి, పోట్రు శీను, గణేశుల రవి, ఎముకపాటి అప్పారావు, మువ్వ లోకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఆదాయం పాతాళానికి!..

## కాంగ్రెస్ పాలనలో పడిపోయిన స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌శాఖ రాబడి

**ఫిబ్రవరి నెలలో వచ్చింది 38 శాతమే**

**తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఈ స్థాయి పతనం ఇదే తొలిసారి**

**రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో రూ.91.81 కోట్ల తగ్గుదల నమోదు**

**కాగ్ నెలవారీ నివేదికలో వెల్లడి**

**2024-25 బడ్జెట్‌లో ఫిబ్రవరి నెలకు స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌శాఖ ఆదాయం అంచనా రూ.18,228.82 కోట్లు**

**ప్రభుత్వానికి వచ్చిన రాబడి రూ.7,033.38 కోట్లు**

**ఆదాయం శాతం: 38.58 నిరుడు ఇదే నెలలో వచ్చిన ఆదాయ శాతం: 70.16**

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి దారుణంగా పడిపోయింది. సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, అవగాహనరహిత పాలన తెలంగాణ ప్రగతి పరుగుకు ప్రతిబంధకంగా మారింది. కరోనాకాలం నాటి కంటే కూడా రాబడి తగ్గిపోయింది. రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలైంది. రాష్ట్ర ఖజానాకు ప్రధాన ఆదాయవనరు అయిన స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌శాఖ ఆదాయం ఘోరంగా పడిపోయింది. ఫిబ్రవరి నెలలో ఈ శాఖ ఆదాయం 38 శాతమే నమోదైంది. ఇంత దారుణంగా స్థిరాస్తి రాబడి పడిపోవడం తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇదే మొదటిసారి. కొవిడ్-19 మహమ్మారి సమయంలో కూడా ఇంతటి తగ్గుదల కనిపించలేదు. నాడు రియల్ రాబడి 42 శాతానికిపైగా నమోదైంది. రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం (ఎస్‌వోటీఆర్) కూడా పడిపోయింది. 2023-24లో రూ.1,24,146. 19 కోట్లు కాగా, 2024-25 నాటికి రూ.1,24,054.38 కోట్లకు తగ్గింది. అంటే.. రూ.91.81 కోట్ల తగ్గుదల నమోదైంది. కాగ్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఫిబ్రవరి నెల గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. రెవెన్యూ ఆదాయం ఫిబ్రవరి వరకు రూ.2,21,242.23 కోట్లు వస్తుందని బడ్జెట్‌లో అంచనా వేశారు. కానీ, రూ.1,36,136.01 కోట్ల ఆదాయమే సమకూరింది. అంటే రేవంత్‌రెడ్డి సర్కారు నిర్దేశించుకున్న ఆదాయం లక్ష్యంలో 61.53 శాతానికి పరిమితమయ్యారు. గత ఏడాది ఇదే కాలానికి రూ.2,16,566.97 కోట్లు రాబడి అంచనా వేయగా, రూ.1,51,947.05 కోట్లు మేరకు చేరుకున్నారు. అంటే లక్ష్యంలో 70.16 శాతం అందుకున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నెల వరకు రూ.1,93,029.40 కోట్ల ఆదాయం అంచనా వేయగా, రూ.1,33,850.82 కోట్లకు అంటే.. లక్ష్యం 69.34 శాతం మేరకు చేరారు. రేవంత్‌రెడ్డి సర్కారు మాత్రం ఆదాయ రాబడిలో చతికిలబడుతున్నది.



పాతాళానికి రియల్ ఆదాయం.. కేసీఆర్ పాలనలో పదేండ్లపాటు జోరు మీదున్న స్థిరాస్తి రంగం ఏడాది నుంచి నేలకరిచింది. బీఆర్ఎస్ హయాంలో ఏడాదికి ఏడాది క్రమంగా పెరుగుతూ వచ్చిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ఆదాయం, రేవంత్‌రెడ్డి పాలనలో క్రమంగా తగ్గుముఖం పట్టింది. కాంగ్రెస్ సర్కారు తీసుకున్న హైడ్రా, ఎల్ఆర్ఎస్ వంటి అనాలోచిత చర్యలతో రియల్ ఆదాయం పడిపోయింది. భూములు అమ్మేవారు తప్ప కొనేవారు ఎవరూ లేకపోవడంతో బిజినెస్ మందగించింది. రాష్ట్ర ఖజానాకు కీలక ఆదాయాన్ని ఆర్జించి పెట్టే స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖకు ప్రభుత్వం నిర్దేశించిన రాబడి లక్ష్యాన్ని 40 శాతం కూడా అందుకోలేకపోయింది. బడ్జెట్‌లో ఫిబ్రవరి నెల ఆదాయం రూ.18,228.82 కోట్లు వస్తుందని అంచనా వేశారు. కానీ, రూ.7,033.38 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. అంటే.. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాబడి 38.58 శాతం వద్దే నిలిచిపోయింది. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల (ప్లాట్ల) అమ్మకాలు, కొనుగోళ్లు భారీగా తగ్గిపోయాయి. కేసీఆర్ పాలనలో గడిచిన పదేండ్లలో ఏనాడూ రియల్ రాబడి తగ్గలేదు. పైగా క్రమంగా పెరిగింది. పదేండ్లలో తొలిసారి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ఆదాయం నిర్దేశించిన లక్ష్యంలో సగానికి కూడా చేరలేకపోయింది. కేసీఆర్ హయాంలో రాకెట్ వేగం.. కేసీఆర్ పదేండ్ల పాలనలో రియల్ ఎస్టేట్ రంగం రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. భూముల కొనుగోళ్లు, అమ్మకాలతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిటకిటలాడాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖనే రాష్ట్ర ఖజానాకు పెద్ద ఆదాయ వనరుగా మారింది. నాటి సీఎం కేసీఆర్ వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ, గృహ నిర్మాణ రంగాల అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టారు. తద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. 2014 తర్వాత రియల్ రంగం వేగంగా అభివృద్ధి చెందింది. గతంలో రూ.10 లక్షలకు ఎకరం పలికిన భూమి ధర రూ.కోటి వరకు వెళ్లింది. పదేండ్లపాటు ప్రతినెల సగటున స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ ద్వారా ప్రభుత్వానికి రూ.8 వేల కోట్లకుపైగా రాబడి వచ్చింది.

పదేండ్లపాటు పెరుగుతూ వచ్చిన స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల ఆదాయం.. హైడ్రా ద్వారా ఆక్రమణ పేరుతో భవనాల కూల్చివేతలు, వ్యవసాయ ప్రోత్సాహకాలకు కోత విధించడంతో భూముల కొనుగోళు ,, అమ్మకాలపై ప్రభావం పడింది. స్థిరాస్తి వ్యాపారం ఒక్కసారిగా పడిపోవడంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఏడాదిన్నర నుంచి నామమాత్రంగా రాబడి వస్తున్నది.

# వక్ఫ్ చట్టం మార్పులతో ముస్లింలకు రక్షణ...





- పేదల ఆస్తుల పరిరక్షణే కేంద్ర లక్ష్యం...
- బోర్డు అవినీతికి అడ్డుకట్ట వేయనున్న నూతన చట్టం.
- బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి .
- ఖమ్మం వేదికగా వక్ఫ్ చట్ట అవగాహన సదస్సు.

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

ఒక్క ముస్లింల ఆస్తులే కాదు%౫% వారి గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో వక్ఫ్ చట్టం మార్పులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నాడు ఖమ్మంలోని మినార్ గ్రాండ్ హొటల్‌లో జరిగిన "వక్ఫ్ చట్టంపై అవగాహన సదస్సు"లో ఆయన టెలిఫోన్ ద్వారా మాట్లాడారు.

"వక్ఫ్ బోర్డు గతంలో కొందరి చేతుల్లో ఒక సంస్థగా మారింది. వాస్తవానికి అది పేద ముస్లింల ఆస్తుల పరిరక్షణకు పనిచేయాల్సింది. అయితే పాత చట్టంలోని లోపాలు, వ్యవస్థల్లో ఉన్న అక్రమాలు కారణంగా లక్షల కోట్ల విలువైన భూములు ఆక్రమితుల చేతిలోకి వెళ్లాయి. ఇప్పుడు తీసుకొచ్చిన సవరణల ద్వారా ఈ దుస్థితికి పూర్తిగా అడ్డుకట్ట పడుతుంది," అని ఆయన వివరించారు.

కొత్త చట్టంతో వక్ఫ్ బోర్డు అధికారాలు పారదర్శకంగా వినియోగించబడతాయని, డిజిటల్ ఆధారాలతో రికార్డులను ప్రజల ముందుంచే వ్యవస్థ ఏర్పాటవుతుందని ఆయన తెలిపారు."బీజేపీ ప్రభుత్వం ముస్లింల పట్ల నిబద్ధత చూపించడంలో వెనుక పడలేదు. మైనారిటీ సంక్షేమం మా ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటి," అని పొంగులేటి వ్యాఖ్యానించారు. "ప్రస్తుతం వక్ఫ్ బోర్డులపై నమ్మకం తగ్గిపోవడానికి ప్రధాన కారణం %-% రికార్డుల లోపాలు, విచారణల లేటుగా నడవటం, బోర్డు సభ్యుల నియామకాల్లో పారదర్శకత లేకపోవడమే. అయితే, తాజా సవరణలతో ట్రిబ్యునల్ స్వయంప్రేరితంగా విచారణ చేపట్టగలుగుతుంది. ఇది చట్టపరంగా ఒక పెద్ద ముందడుగు," అని న్యాయవాదులు వివరించారు.

అంతేగాకుండా, పేద ముస్లింలకు తక్షణ న్యాయం అందించేందుకు స్థానిక విచారణ సంస్థలు, డిజిటల్ ఆధారిత వ్యవస్థలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు మౌనిక సుంకర, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, నున్నా రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, విజయరాజు, ఇవి. రమేష్

వీరవెల్లి రాజేష్ గుప్తా, కొలిపాక శ్రీదేవి, ఎస్కె. యాకూబ్ పాషా, పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో నక్సల్ లేకుండా చేయాలి అనే కేంద్ర ప్రభుత్వం ఆలోచన సరికాదు

**శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు**



కరీంనగర్ /ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్ )

భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి ఘటనకు 44 ఏళ్ళ సందర్భంగా మధ్య భారతంలో ఆదివాసీల హననానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనవేని సాంబశివరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా డెడ్ లైన్ పెట్టుకొని మరి నక్సస్ లేకుండా చేస్తామనడంలో అర్థమేంటి, అని వారు అన్నారు.ఎన్కౌంటర్ల పేరుతో అమాయక ఆదివాసి గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడుతూ కోవర్టుల పేరుతో ఒక పక్క పోలీసులు మరో పక్కన నక్సల్స్ మధ్య కొంతమంది అమాయక ఆదివాసి గిరిజనులు నలిగిపోతున్నారని, అయిన అన్నారు ప్రశ్నించే గొంతులను నలుమేయడం ఎదురు తిరిగితే దేశద్రోహ కేసులు పెట్టి వరవరావు,సాయిబాబా లాంటి వారిని నిర్దోషులైనప్పటికీ వారి ఆలోచన విధానాల్ని అణిచివేయాలని ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఎంత దిగ్బంధాన్ని విధించిన అంతిమంగా ధర్మం గెలిచి వారి ఆలోచనలు మరింత ప్రభావితం అయ్యాయని, ప్రశ్నించే గొంతుకను ఆపడం ఎవరి తరం కాదని అన్యాయం జరిగిన ప్రతి చోట ప్రశ్నించడానికి మేమున్నామని బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు మార్చుకోవాలని ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## చొప్పదండి మున్సిపల్ ఇంటిగ్రెటెడ్ మార్కెట్ స్థలాన్ని తాత్కాలికంగా వరి దాన్యం కొనుగోలుకు నిల్వకు అనుమతి



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంనకు రైతులు తీసుకొచ్చిన వరి కుప్పలతో నిండిపోగా పక్కనే ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్టులో ఉన్న ఖాళీ స్థలాన్ని తాత్కాలికంగా వాడుకోవడానికి మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో రైతులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో చరవాణిలో మాట్లాడి రైతుల సౌకర్యార్థం స్థలం కేటాయించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం రోజున మార్కెట్ పాలకవర్గ సభ్యులతో మున్సిపల్ కమిషనర్ నాగరాజు అట్టి స్థలాన్ని పరిశీలించి రైతుల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకు వచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ, పీఏసీఎస్ వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలోని కాట్నపల్లి, సాంబయ్యపల్లె, గుమ్లాపూర్, మంగళపల్లి గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, నాయకులు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్ , బత్తుల లక్ష్మీనారాయణ, బండారి ఆంజనేయులు, కట్టెకోల శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, కోలపురి శ్రీకాంత్, పెరుక శ్రీనివాస్, కాల్వ అనిల్, లింగంపల్లి దేవదాస్, ఉదారం వేణు, మాచర్ల జగన్, వెల్మ కృష్ణారెడ్డి, చీకటి స్వామి తదితరులు పాల్గొన్నారు.


## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత




చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

లక్షెట్టిపేట మండలం దొనబండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద (కాట్నపల్లి ఆడబిడ్డ) అనారోగ్యంతో మృతి చెందగా అనాథగా మారిన వారి కూతురుకి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు, బండారి దేవేందర్, పిట్టల మహేష్, కట్టెకోల అనిల్, ఈసారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

సత్తుపల్లిలి : పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన చెరుకూరి శ్రీనివాసరావు - పద్మజ దంపతుల కుమారుడు రిసెప్షన్ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.అదేవిధంగా :తుమ్మలపల్లి రమేష్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబుచంద్రుగొండ మండల పరిధిలోని అయ్యన్న పాలెం లక్ష్మీ గార్డెన్ నందు జరిగిన మండల కాంగ్రెస్ ఏకైక కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 20 అక్షరం న్యూస్: మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న వారందరూ ఆదివారం మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో వేదికగా కలుపుకున్నారు కొందరు తదితర ప్రాంతాలలో వివిధ హొదాల్లో స్థిరపడిన వారందరూ దాదాపు కొన్ని సంవత్సరాల తర్వాత కలవడంతో సందడి నెలకొంది నాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని మురిసి పోయారు తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువుల సేవలను కొనియాడారు నాటి ఉపాధ్యాయులు మల్లేశం, మాధవ రెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్, విజయ సేన రెడ్డి, రాజయ్య, జనార్ధన్, శశికాంత్ రెడ్డి, వెంకన్న, వనజ, వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి చేయూత



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 20 అక్షరం న్యూస్: స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి తోటి స్నేహితులు మానవత్వం చాటుకున్నారు మండలంలోని ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు 1997-98 సంవత్సరంలో చదువుకున్న స్నేహితులు మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కట్కూరి విష్ణువర్ధన్ రెడ్డి గత పది రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు మరణించిన స్నేహితుని కుటుంబ%శీ% ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని నిరుపేద కుటుంబం కావడంతో సహాయం చేయాలని ఉద్దేశంతో తమవంతుగా 18 వేల రూపాయలు జమ చేసి వారి కుటుంబ సభ్యులకు అందించారు గత 27 సంవత్సరాల క్రితం చదువుకున్న స్నేహితుడు మరణించడం పట్ల విచారం వ్యక్తం చేశారు అలాగే గత కొన్ని సంవత్సరాల నుండి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ మండల ప్రజల మన్నలను పొందుతున్నారు ఆర్థిక సహాయం అందించడం పట్ల ఇప్పలపల్లె గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజులలో ఇలాగే కలిసి ఉండాలని పలువురు కోరుచున్నారు అలాగే అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు ఇందులో కాంటాల వీరయ్య, ఎంఏ రహీం, బంగారి నవీన్, బోడ తిరుపతి, మారుపాక ప్రవీణ్, పైడిపాల రామచంద్ర%శీ%, గరిడే అశోక్, నూనె మొగిలి, అంబాల రాజేందర్, నానవేన సదయ్య,, జక్కిన వేనా రవి, రాచర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వరుడు ను ఆశీర్వదించిన..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



తల్లాడ: మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన పోట్రు రామారావు – పద్మావతి దంపతుల కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## పూనాటి శ్రీను ఇంటి లో ఉప్పలమ్మ తల్లి ఉత్సవంలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 20 తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ: మండల పరిధిలోని మల్లారం గ్రామంలో టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు వ్యక్తిగత సలహాదారుడు పూనాటి శ్రీను ఇంటి వద్ద జరిగినటువంటి ఉప్పలమ్మ తల్లి ఉత్సవంలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి,మల్లారం మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, దుండేటి కేశవరెడ్డి, పోట్రు శీను, గణేష్ ల రవి, ఎముకపాటి అప్పారావు మువ్వా లోకేశ్వరరావు,కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 20/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గుండ నారాయణ మనవరాలు గుండ ర ఘునందన్ కుమార్తె వివాహంఘనంగాని ర్వ హించారు ఈ వివాహ కార్యక్రమానికి ఎ ల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుము ల సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నా యకులతో కలిసి హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి పారుఈ కార్యక్రమంలో వారివెంటఅయ్యల లక్ష్మీనారాయణ మాజీజెడ్పిటిసి సామెల్ తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తి మ్మాపూర్ మాజీ సర్పంచ్ మామిడిరవీంద ర్ సీనియర్ నాయకుడుసంజీవరెడ్డివెల్లు ట్లపేటగ్రామపార్టీ అధ్యక్షుడుఅంజయ్య మ హేందర్ గంగారంతదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాలనా శాస్త్రం లో రిఫ్రెషర్ కోర్స్ ..

వరంగల్ జిల్లా ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

ఏప్రిల్ 21 నుండి ఏప్రిల్ 26 వరకు ప్రభుత్వ పాలనా శాస్త్రం మరియు మానవ వనరుల నిర్వహణ శాస్త్రం లోని రన్నింగ్ రీసెర్చ్ స్కాలర్స్ కు మాత్రమే రీసెర్చ్ మెథడాలజీ మీద శిక్షణ తరగతులు వారం రోజులు నిర్వహించడం జరుగుతుందని విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ. శ్రీనివాస రావు తెలిపినారు. రీసెర్చ్ మెథడాలజీ అంశాల మీద విశేష పరిశోధన అనుభవం ఉన్న సీనియర్ ఆచార్యులు బోధించటం జరుగుతుందని డిపార్ట్మెంట్ స్కాలర్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎముకపాటి దర్గయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న ..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 8అక్షరంన్యూస్)

తల్లాడ: మండలం లోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన ఎముకపాటి దర్గయ్య – దేవి దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించే ప్రజావాణి రద్దు



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 అక్షరం న్యూస్

పెద్దపల్లి కలెక్టరేట్ లో సోమవారం (21.04.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ రెవిన్యూ చట్టం అమలు నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున, అధికారులంతా ఆ సదస్సులకు హాజరు కావలసిన ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు

**చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తలో వాహనాల తనిఖీ**



చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తలో ఎస్ఐ మామిడాల సురేందర్ అధ్వర్యం లో వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ తనిఖీలో నంబర్ లేని వాహనాలను, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిని , డ్రంకెన్ డ్రైవ్ చేసేవారిని ట్రాఫిక్ రూల్స్ ని అతిక్రమిస్తున్న వారిని తనిఖీ చేసారు. ఎవరు కూడా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చొప్పదండి ఎస్ఐ మామిడాల సురేందర్ ఒక ప్రకటనలో తేలిపారు.

## భద్రాచలం లైన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీమతి కమలా రాజశేఖర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ : 20 25–2026 సంవత్సరానికి భద్రాచలం లైన్స్ క్లబ్ కు తొలి మహిళ అధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీమతి పిన్నింటి కమల రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ నాయకులు. ముందుగా శ్రీమతి కమలా రాజశేఖర్ దంపతులకు పూలదండలను మార్పించి దుస్సాలువులతో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీమతి కమల రాజశేఖర్ భద్రాచలం పట్టణంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, శివానంద ఆశ్రమంలో మరియు శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటున్న శ్రీమతి కమల రాజా శేఖర్ కి తొలి మహిళా అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు, వారు అనేక స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ ఈరోజు లైన్స్ అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం చాలా ఆనందదాయకమని వారికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ పక్షాన ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ,కోశాధికారి డి కృష్ణమూర్తి ,ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, సంఘం సలహాదారు శ్రీ మాదిరెడ్డి రామ్మోహనరావు, ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు, నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, దీకొండ వెంకటేశ్వర్లు, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన..... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- **జిల్లాలోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు.%ఐ**
- **ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఆదివారం ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి సరిహద్దు చెక్ పోస్ట్ లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలి కేజిబీవీలో అందిస్తున్న భోజనం, విద్యా బోధన, వసతుల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేజీబీవీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

అంతకుముందు వల్లభి షేర్ మహమ్మద్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మన జిల్లాలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రవాణా జరిగేందుకు వీలు లేదని, పకడ్బందీగా నిఘా పెట్టాలని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## చొప్పదండి పట్టణ, మండలం అభివృద్ధి కి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిశేఖం



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

చొప్పదండి మున్సిపాలిటీతో పాటు,మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఎస్డిఎఫ్, డిఎంటిఎఫ్ నిధుల ద్వారా ఒక కోటి యాభై లక్షల రూపాయలు మంజూరు చేసిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి కృతజ్ఞతగా మండల కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో నుండి చొప్పదండి పట్టణానికి 1 కోటి రూపాయల నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు తదితరులు పాల్గొన్నారు .

## ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి..

- **అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
- **తల్లాడ మండలం రంగంబంజర ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చెందిన అదనపు కలెక్టర్..**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /తల్లాడ (అక్షరంన్యూస్)

ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ తల్లాడ మండలం, రంగంబంజర గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు డబ్బు చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ప్యాడీ క్లినర్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనితీరును అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాల కల్పన చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.

అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన .. జిల్లా యువజన నాయకులు అనిల్ చౌదరి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ మైనార్టీ నాయకులు షేక్ అన్వర్ పాషా కూతురి పుష్ప అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్. యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్. యూత్ కాంగ్రెస్ నాయకులు వరికొల్లి వంశీ ఇతరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## ఖిలాషాపూర్ లో బడి బాట ర్యాలీ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 20:

మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం బడి బాట ర్యాలీ నిర్వహించారు. ప్రైవేటు బడి వద్దు-సర్కారు బడి ముద్దు, మన ఊరు-మన బడి...మనమే కాపాడ కుందాం, సర్కారు బడి పిల్లలు-సత్తా కలిగిన పిడుగులు, ప్రభుత్వ విద్య-ఉచిత విద్య అనే నినాదాలతో వినూత్న తరహాలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అలేటి యాదవ రెడ్డి, ఉపాధ్యాయులు రేణుక, రజిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు స్వాతి, లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు చంద్రమోహన్, సిద్దన్న, నర్సింగం, మహేష్, రాజమౌళి, నాగరాజు, రజిత, కోమల, హసీనా, అంగన్వాడీ టీచర్లు రుషేంద్ర, రేణుక, అంజలి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20( అక్షరంన్యూస్)

నెల నెల వెన్నెల అభ్యుదయ సంస్కృతిక కదంబం ఖమ్మం కళాపరిషత్ మరియు ప్రజా నాట్య మండలి ఖమ్మం జిల్లా కమిటీ వారి సహకారము తో అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాద్ కళాసాంకృతిక సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు సిరిమువ్వ కల్చరల్ హైదరాబాద్ వారిచే 93 వ నెల నెలా వెన్నెల -హక్కు నాటిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఈ సాయంత్రం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిగారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 93 నెలలుగా నెల నెలా వెన్నెల కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయం అన్నారు. నేడు కనుమరుగవుతున్న నాటక రంగాన్ని బతికించాలని ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని ఎదుర్కొంటూ నాటక రంగాన్ని బ్రతికిస్తున్న నిర్వహకుల కృషి అభినందనీయం అన్నారు. ఖమ్మం కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి భక్త రామదాసు కళాక్షేత్ర అభివృద్ధికి మరియు నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో నాటక రంగ రక్షణకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని అభయమిచ్చారు. హక్కు నాటిక ప్రదర్శనను ప్రేక్షకులతో కలసి వీక్షించారు తర్వాత పలువురు కళాకారులకు బహుమతులు అందజేశారు. నెల నెల వెన్నెల కార్యక్రమా నిర్వాహకులు ఎంపీ గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో అధ్యకులు మోటామర్రి జగన్మోహన్ రావు , కార్యదర్శి అన్నబత్తుల సుబ్రమణ్యకుమార్, కె దేవేంద్ర, డా. నాగబతిని రవి, నామ లక్ష్మీ నారాయణ, వేముల సధానంద్ మరియు ప్రముఖ న్యాయ వాదులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి , స్వామి రమేష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కంపాటి వెంకన్న , పాప నాయక్ , యం. డి మాజీద్ కానుగులు రాధాకృష్ణ తదితుర్లు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఆలయానికి భారీగా భక్తులు





ఓదెల/పెద్దపల్లి ఏప్రి ల్ 20(అక్షరం న్యూస్)

పెద్దపల్లి జిల్లాలోనే అతి పవిత్రమైన శైవ క్షేత్రం ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భారీగా భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం నుండే స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో నిలబడ్డారు స్వామివారికి అభిషేకాలు అర్చనలు అన్నపూజలు నిర్వహించి పట్నాలు బోనాలు కోడెలు కట్టుట గండ దీపం పుట్టు వెంట్రుకలు ముక్కులు చెల్లించుకున్నారు అదేవిధంగా నవగ్రహ విగ్రహాలను దర్శించుకున్నారు వివిధ గ్రామాల నుంచి కాకుండా ఇతర జిల్లాల నుండి భారీ ఎత్తున వాహనాల ద్వారా ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు అదేవిధంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు

## ఆ లోటును భర్తీ చేస్తుంది

'అష్టాచెమ్మ', 'గోల్కొండ హైస్కూల్', 'సమ్మోహనం' వంటి చిత్రాలతో సెన్సిబుల్ దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఆయన తెరకెక్కించిన తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడవాయూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. ఈ నెల 25న సినిమా విడుదలవుతోన్న సందర్భంగా మోహనకృష్ణ మీడియాతో ముచ్చటించారు. "ఒకప్పటితో పోల్చితో తెలుగులో పూర్తి స్థాయి కామెడీ చిత్రాల సంఖ్య తగ్గిపోయింది. ఆ లోటును భర్తీ చేస్తుందీ చిత్రం. కథానాయకుడి పాత్రకు ఎవరు సరిపోతారా అని వెతికే క్రమంలో, ప్రియదర్శి నటించిన 'బలగం'తో పాటు ఆయన చేసిన మరికొన్ని చిత్రాలు చూశా. ఈ కథకు ఆయనే సరిపోతారనిపించింది. ఇందులో పాత్రలన్నీ కొత్తగా ఉంటాయి. కేవలం థియేటర్లో చూసి ఆనందించడమే కాకుండా.. కొన్ని రోజుల పాటు మాట్లాడుకునేలా ఉంటుందీ సినిమా. అన్ని వర్గాలను మెప్పించే ఈ చిత్రం, కాసేపు మీ కష్టాలన్నింటినీ మర్చిపోయేలా చేస్తుంది. జాతకాలను అతిగా నమ్మే ఓ యువకుడి జీవితంలో జరిగిన ఆసక్తికరమైన సంఘటనలే చిత్రకథాంశం. నమ్మకం మూఢనమ్మకంగా మారి, ఇతరుల్ని ఇబ్బందిపెట్టకూడదనే సందేశాన్ని వినోదాత్మకంగా అందిస్తుంది.

# మల్టీ లెవెల్ స్కీం పేరుతో .. కోట్లు గడించిన కంత్రి భాస్కర్...

**తోటి ఉద్యోగులే టార్గెట్... అంతా విద్యాధికులు మధ్యతరగతి కుటుంబం వారే ...**

**వీరి ఆశే వారు మోసానికి పెట్టుబడి..**

**రెండు కోట్లకి పైగా వెనకేసుకున్న కిలాడి.. దాదాపుగా తన గ్రూపులో 2000 పైగా యాప్లో చేర్చిన ఘనపాటి..**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/అక్షరం జిల్లా క్రైం./ఎప్రిల్ 20/ అక్షరం న్యూస్ : భద్రాచలంలో ఒక బహుళ జాతి పేపర్ కంపెనీలో పర్మినెంట్ ఎంప్లాయ్ గా పని చేస్తున్న లక్కీ భాస్కరు ఉరఫ్ కంత్రి భాస్కర్ తన తోటి ఉద్యోగుల్ని అక్కడ పని చేసే లేబర్ ని దాదాపుగా 2000 మందిని సన్లూసర్ మల్టీ లెవెల్ స్కీం లో తన మాయ మాటలు తో ఈ గొలుసు కట్టు స్కీముల్లో చేర్పించినాడు. తన ముందుగా చేరి తన అకౌంట్లో పడే డబ్బుల్ని స్క్రీన్ షాట్లను వాట్సప్ గ్రూపులో షేర్ చేసి తనతో పాటు తన తోటి ఉద్యోగులందరిన్నీ ఈ యాప్ ఉచ్చు లో దించాడు, నేను హామీ అంటూ మాట ఇస్తూ అక్కడ పని చేసే క్యాజువల్ లేబర్ తో కూడా పెట్టుబడి పేట్టించాడు, తనతో పాటు తనపై ఉన్న ఉన్నతాధికారులతో కూడ ఈ యాప్ లో పెట్టుబడి పెట్టించడం విశేషం. అందరూ ఉన్నత విద్యావంతులవడంతో మోసపోయిన తర్వాత ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఎవరికి వారే సైలెంట్ గా ఉండి పోలీసులకు కంప్లైంట్ ఇచ్చే ధైర్యం చేయకపోవడం కూడా అతనికి కలిసి వచ్చింది . ముందుగా ఈ కంపెనీలు చేసే పద్ధతిని ఒకసారిగా పరిశీలించినట్లయితే నడిపేదంతా మల్టీ లెవెల్ నేషనల్ స్థాయిలో ఉన్నటువంటి మాయ ఏజెంట్లు ఈ మాయా కంపెనీలకు ఏజెంట్లను నియమించుకుంటాయి.సదరు కంపెనీలు ఒక్కొక్క స్థాయిలో ఒక్కొక్క ఏజెంట్ను నియమించుకొని లక్షల రూపాయల జీతానికి ఆఫర్ చేస్తాయి.

మధ్యతరగతి కుటుంబాలను టార్గెట్ చేసుకోవటమే ఈ ఎంప్లాయిస్ పని వీళ్ళు చెప్పే మాటలకు ఇదంతా నిజమే అనుకున్న చాలామంది మధ్యతరగతి ప్రజలు పొలం, బంగారం ,ఉన్న ఆస్తులన్నీ తనఖా పెట్టి వడ్డీలకి అందినకాడికి డబ్బులు తెచ్చుకుని సదరు మాయ ఏజెంట్లు చెప్పిన ఖాతాలో జమ చేసారు. ఒక్కొక్క కంపెనీ ఒక్కో తరహాలో చేస్తున్న మాయ ప్రజలకు తెలుస్తున్న ఎందుకో ఇప్పటికీ అమాయకంగా గుడ్డిగా నమ్మిస్తూ తమ జీవితాలను చీకటి చేసుకుంటున్నారు ఇప్పుడు పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కట్టలేక ఏం చేయాలో పాలు పోక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు%ొ%. ఇప్పుడిప్పుడే ఈ ఇలాంటి వ్యవహారాలపై కేసులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు బాధితులు గడిచిన ఏడాదికాలంగా ఈ చీకటి వ్యాపారం జరుగుతున్న ఎవరు ఫిర్యాదు చేయకపోవడంతో పోలీసులు కూడా ఏమీచేయలేని పరిస్థితి ఎక్కడో తెలియని యాప్ లలో పెట్టుబడి పెడితే వాటిని ఎలా రాబట్టాలో కూడా తెలియని పరిస్థితి పోలీసులు కూడా ఇలాంటి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీకు జరిగే నష్టానికి సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేయాలని సలహాలు ఇవ్వడం తప్ప జరుగుతున్న మోసాలను మోసగాళ్లు చేస్తున్న దురాగతాలను అడ్డుకోలేని పరిస్థితి సమాజంలో ఉంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పారిశ్రామిక ప్రాంతాలు ఐన సారపాక , మణుగూరు, పాల్వంచ , కొత్తగూడెం , భద్రాచలం ప్రాంతంలో ముందుగా టార్గెట్ చేసిన వ్యక్తుల ద్వారా ఈ స్కీంని స్టార్ట్ చేస్తారు వారికి వచ్చే లాభాలతో వారు కార్లు, బంగ్లాలు ఆ స్కీం పెడితే పెట్టుబడి వల్ల వచ్చాయని నమ్మ పలుకుతారు తమతో పాటే సాధారణంగా ఉండే అతన్ని చూసి అంత ఎలా సంపాదించాడంటూ ఊరంతా చర్చ జరిగేలా చేస్తారు ఇది ఒక కొత్త వ్యాపార మెలకువ అని మోసపోయిన తరువాత మాత్రం తెలుస్తుంది బాధితులకి . దీంతో అతను చెప్పిన మాట విన్నవారంతా ఆశ్చర్యపోయారు. కారణం రూ.లక్ష చెల్లిస్తే ప్రతి నెలా రూ.10 వేల చొప్పున పెట్టుబడి పెడితే రోజుకీ 12 వందలు మీ అకౌంట్ లో క్రెడిట్ అవుతాయి అని ఇలా నెల పాటు మొత్తం రూ.36 వేలు వస్తాయి అని చెప్తారు,వీరు ఏజెంట్ మాటలు ఎక్కువ డబ్బులు పెట్టి ఎక్కువ సంపాదించానని, ప్రస్తుత ఈ డబ్బులతో ఒక హైదరాబాద్లో ఒక్క ఫ్లాట్ కొన్నాను అని నమ్మబలుకుతారు . మీరు రాత్రికి రాత్రే కోటీశ్వరులు అయిపోవచ్చని, లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే వచ్చే నెలకు ఇంకో లక్ష కలిపి రెండు లక్షలు ఇస్తామని చెప్పే తీయటి మాటలు అమాయక ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తాయి.

మరో ఘటనలో మీ పేరు మీద ఐడి క్రియేట్ చేసి బిట్ కాయిన్స్ లో పెట్టుబడి పెడతామని, నేను కూడా అలా డబ్బులు పెట్టి బాగా డబ్బులు సంపాదించానని చెప్పి కొంతమంది దగ్గర డబ్బులు కట్టించుకున్నారు. డబ్బులు అడిగితే ఆ యాప్ మొత్తం క్లోజ్ చేశారని, అప్పుడు వస్తాయి ఇప్పుడు వస్తాయనీ సంవత్సరం నుంచి తిప్పుతున్న పరిస్థితి ఉంది. ఇలాంటి ఘటనలు ఒకచోట భద్రాచలం ప్రాంతంలోనో, సారపాక ప్రాంతంలోనూ , పారిశ్రామిక ప్రాంతంలోనూ ఆగిపోవడం లేదు%ొ% రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేలు, కొన్ని లక్షల మంది ఇలా శూన్యంలో పెట్టుబడి పెట్టి ఇప్పుడు లబో దిబో అంటున్న పరిస్థితి %ొ%.పేరు ఏదైనా పెట్టే పెట్టుబడి మాత్రం అబద్దమే%ొ%. తిరిగి వచ్చేదాకా నమ్మకం లేని వ్యాపారం ఇది. అధిక వడ్డీలకు పెట్టుబడి కావాలని కొందరు , డబ్బులు క్రిప్తో కాయిన్స్ , బైట్ కాయిన్స్ ల పేరుతో కొందరు , కాటర్ పిల్లర్ , రకరకాల బ్రాండ్ల పేరుతో అనే యాప్ లో పెట్టుబడి పెడితే అద్భుతాలు జరుగుతాయని మరికొందరు ఇలా పేరు ఏదైనా జరిగే మోసం తీరు మాత్రం ఒకటే.

ఈమధ్యకాలంలో సన్లూసర్,క్యాటర్ పిల్లర్ , హెయిర్,యాప్ బాధితులు పెద్ద ఎత్తున దర్శనమిస్తున్నారు%ొ%. క్యాటర్ పిల్లర్ అంటే అది ఒక మాయా కంపెనీ,క్రేన్ ల ను ప్రొక్లైనర్ లను మెయింటినెన్స్ చేసే కంపెనీగా క్యాటర్ పిల్లర్ కు ఒక పేరు ఉంది %ొ%ఈ యాప్ లు అచ్చం బ్రాండెడ్ నేమ్స్ తో దగ్గరగా పోలి ఉండడం, అరటికాయలు, ద్రాక్ష, మరియు ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు పేర్ల కంపెనీలతో యాప్ లు క్రియేట్ చేయడం అలాంటి నకిలీ కంపెనీ లోగోతో, ప్లే స్టోర్ లో యాప్ క్రియేట్ చేయడం సోషల్ మీడియాలో పేజీలు ఓపెన్ చేయడం చేశారు మాయా కేట్ గాళ్ళు. టెలిగ్రామ్ , వాట్సాప్ గ్రూపు ల ద్వారా లింక్స్ పెట్టడం, ఆ లింకుని ఇంకొకరికి షేర్ చేసిన మీ అకౌంట్ లోడబ్బులు పడతాయని చెప్పడం ఆ యాప్ ద్వారా పెట్టుబడి పెడితే లక్షల రూపాయలకు కోట్ల రూపాయలు వస్తాయని నమ్మబలికారు..మీరు ఒక క్రేన్ పైన లేదా ప్రోక్లైనర్ పైన 10 లక్షలు పెట్టుబడి పెడితే ఆ పెట్టుబడికి ఆ యంత్రానికి వచ్చే రోజు ఆదాయంలో మీకు కొంత అమౌంట్ను పంచుతారు క్యాటర్ పిల్లర్ కంపెనీ నిర్వాహకులు ఉదాహరణకు ఇలా చెప్తారు రోజుకు 10,000, 12,000 ,8,000 ఇలా యంత్రాలకు ఉన్న డిమాండ్ ను బట్టి ప్రతిరోజు మీ అకౌంట్లో సొమ్ము పడుతుంది అని నమ్మ పలుకుతారు ప్రాక్టికల్ గా కూడా కొన్ని రోజులు చేసి చూపిస్తారు%ొ%. 30 రోజులు తర్వాత మీరోజు వారి లాభంతో పాటు పెట్టుబడిగా పెట్టిన అమౌంట్ కూడా మీకు రిటర్న్ చేస్తాము అని చెప్పే మాటలు మధ్యతరగతి కుటుంబాలకు వరంలా కనిపిస్తాయి.

మధ్యతరగతి కుటుంబాలు ఇప్పుడు తల్లడిల్లి పోతున్నారు%ొ%. బయటికి చెప్తే పరుగు పోతుందని అసలు మనమే తిరిగి కేసుల్లో ఇరుక్కుంటామని భయపడుతున్న మధ్యతరగతి కుటుంబాలు గుట్టు చప్పుడు కాకుండా రికమండేషన్ చేయించుకుని పోలీసుల దగ్గరకు వెళ్తున్నారు. అయితే ఇందులో కొంతవరకు బ్యాంకు నుండి బ్యాంకుకు ట్రాన్స్ఫర్లు చేసిన వారికి నగదు వస్తుందన్న ఆశ ఉంది%ొ% కానీ థర్డ్ పార్టీ ద్వారా అమౌంట్ కట్టిన వేల సంఖ్యలో ఉన్న బాధితులకు తిరిగి డబ్బు వస్తుందని ఆశ లేదు, కానీ మధ్యతరగతి కుటుంబాలను టార్గెట్ చేసుకున్న మాయ కంపెనీ ల దెబ్బకు తాము కుదేలు అయిపోయామన్న వాస్తవం మాత్రం ఇప్పుడిప్పుడే బోధపడుతుంది.

బాగా డబ్బు సంపాదించాలంటే మీరు కూడా పెట్టుబడి పెట్టుకోవచ్చని నమ్మబలికే మాయ గాళ్ళ పబ్లిసిటీ ద్వారా ఈ వ్యవహారాలు జరుగుతున్నాయి. దానికి ఉదాహరణగా క్షేత్రస్థాయిలో ఉండే కొంతమంది ఏజెంట్లు తమ జీవితం అద్భుతంగా మారిపోవడానికి ఆ యాప్ కారణమని, ఆ సంస్థలో పెట్టుబడి పెట్టడమే ఈ భోగభాగ్యాలన్నిటికీ ప్రత్యక్ష ఉదాహరణ అని తీయటి కబుర్లు చెబుతున్నారు%ొ%. అసలు విషయం వీళ్ళ దగ్గర కూడా ఉండదు%ొ% ఈ మౌత్ పబ్లిసిటీ ,ఈ కథ ఈ డ్రామా నడిపేదంతా మల్టీ లెవెల్ నేషనల్ స్థాయిలో ఉన్నటువంటి మాయ ఏజెంట్లు %ొ%.ఈ మాయా కంపెనీలకు ఏజెంట్లను నియమించుకుంటాయి %ొ%.సదరు కంపెనీలు ఒక్కొక్క స్థాయిలో ఒక్కొక్క ఏజెంట్ను నియమించుకొని లక్షల రూపాయల జీతానికి ఆఫర్ చేస్తాయి.

మధ్యతరగతి కుటుంబాలను టార్గెట్ చేసుకోవటమే ఈ ఎంప్లాయిస్ పని%ొ% వీళ్ళు చెప్పే మాటలకు ఇదంతా నిజమే అనుకున్న చాలామంది మధ్యతరగతి ప్రజలు పొలం, బంగారం ,ఉన్న ఆస్తులన్నీ తనఖా పెట్టి వడ్డీలకి అందినకాడికి డబ్బులు తెచ్చుకుని సదరు మాయ ఏజెంట్లు చెప్పిన ఖాతాలో జమ చేసారు. ఒక్కొక్క కంపెనీ ఒక్కో తరహాలో చేస్తున్న మాయ ప్రజలకు తెలుస్తున్న ఎందుకో ఇప్పటికీ అమాయకంగా గుడ్డిగా నమ్మిస్తూ తమ జీవితాలను చీకటి చేసుకుంటున్నారు ఇప్పుడు పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కట్టలేక ఏం చేయాలో పాలు పోక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడిప్పుడే ఈ ఇలాంటి వ్యవహారాలపై కేసులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు బాధితులు గడిచిన ఏడాదికాలంగా ఈ చీకటి వ్యాపారం జరుగుతున్న ఎవరు ఫిర్యాదు చేయకపోవడంతో పోలీసులు కూడా ఏమీచేయలేని పరిస్థితి ఎక్కడో తెలియని యాప్ లలో పెట్టుబడి పెడితే వాటిని ఎలా రాబట్టాలో కూడా తెలియని పరిస్థితి పోలీసులు కూడా ఇలాంటి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీకు జరిగే నష్టానికి సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేయాలని సలహాలు ఇవ్వడం తప్ప జరుగుతున్న మోసాలను మోసగాళ్లు చేస్తున్న దురాగతాలను అడ్డుకోలేని పరిస్థితి సమాజంలో ఉంది.జిల్లా సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొన్ని రోజులుగా జిల్లా ప్రజలను చైతన్య పరుస్తూ ఇలాంటి స్కీములు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రజలను హెచ్చరించిన కూడా జిల్లాలో ఏదో ఒక మూలన ఈ బాధితులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. సోషల్ మీడియాలో, టీవీలలో, పత్రికల్లో పెద్ద ఎత్తున ఈ యాప్ లు గురించి రావడం కూడా చూసి కూడా జనాలు ఇంకా అత్యాశకుపోయి మోసపోతున్నారు. భద్రాచలం ప్రాంతంలో మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ యాప్ బాధ్యతలు ఎవరైనా ఉంటే మీ తరపున న్యాయపరంగా పోరాటానికి అక్షరం పత్రిక ఎప్పుడు సిద్ధం . ప్రజలు ఇటువంటి యాప్స్ జోలికి వెళ్ళి ఆర్థికంగా నష్టపోకూడదని , ఇటువంటి వాటిని పెంచి పోషించే ఏజెంట్లను కఠినంగా శిక్షించి వారి వద్ద నుండి కట్టిన డబ్బులు రికవరీ చేయాలని జిల్లా ప్రజలు ఉన్నతాధికాలను కోరుకుంటున్నారు .

## ఆర్సీబీ బంపర్ విక్టరీ..

**ఒకే దెబ్బకు రెండు పిట్టలు అంటే ఇదే**



ఐపీఎల్-2025లో ఆర్సీబీ లెక్కలు మారుస్తూ పోతోంది. ఇతర జట్టు తమతో పెట్టుకోవాలంటే ఇతర జట్టు భయపడేలా చేస్తోంది. స్టన్నింగ్ బౌలింగ్, థండర్ బ్యాటింగ్తో అపోజిషన్ టీమ్స్కు వణుకు పుట్టిస్తోంది. ఇవాళ పంజాబ్ కింగ్స్నూ ఓ పట్టు పట్టింది కోహ్లీ టీమ్. 7 వికెట్ల తేడాతో అయ్యర్ సేనను వాళ్ల సొంతగడ్డపై చిత్తుగా ఓడించింది బెంగళూరు. ఆ టీమ్ సంధించిన 157 పరుగుల టార్గెట్ను ఇంకో 7 బంతులు ఉండగానే ఉఫ్మని ఊదిపారేసింది. కింగ్ కోహ్లీ (54 బంతుల్లో 73 నాటౌట్) చివరి వరకు స్తంభంలా నిలబడిపోయాడు. తన టీమ్ను గెలుపు తీరాలకు చేర్చే వరకు అతడు విశ్రమించలేదు.

**ఆర్సీబీ పైపైకి..**

దేవ్దత్ పడిక్కల్ (35 బంతుల్లో 61) మెరుపు ఇన్నింగ్స్తో చెలరేగాడు. 5 బౌండరీలు, 4 సిక్సులతో పంజాబ్ బౌలర్లకు హడలెత్తించాడీ లెఫ్టాండ్ బ్యాటర్. కోహ్లీ-పడిక్కల్ జోడీ రెండో వికెట్కు ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యం జోడించారు. ఇది మ్యాచ్ విన్నింగ్ పార్ట్నర్షిప్గా చెప్పాలి. ఆఖర్లో పడిక్కల్, పాటిదార్ ఔట్ అయినా జితేష్ శర్మ (11 నాటౌట్)తో కలసి గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశాడు కోహ్లీ. ఈ విజయంతో ఆర్సీబీ పాయింట్స్ టేబుల్ను షేక్ చేసింది. ఏకంగా 3వ స్థానానికి ఎగబాకింది బెంగళూరు. కాగా, హోం గ్రౌండ్లో ఓడుతూ వస్తున్న ఆర్సీబీ.. ఇతర గ్రౌండ్స్లో మాత్రం విజయాల మోత మోగిస్తోంది. ఇప్పటికే ఈడెన్ గార్డెన్స్, వాంఖడే, చెపాక్, జైపూర్లో నెగ్గిన కోహ్లీ టీమ్.. ఇవాళ చండీగఢ్లోనూ నెగ్గింది.

## ఒకరి వెనుకే మరొకరు...



తెలుగు చిత్రసీమలో నటరత్న యన్టీఆర్ నటసమ్రాట్ ఏయన్నార్ కలసి సాగిన తీరున ఏ ఇద్దరు టాప్ స్టార్స్ నడయాడలేదు. ఎందుకంటే వారిద్దరూ కలసి దాదాపు 15 చిత్రాలలో పనిచేశారు. ఆ తీరున సాగిన టాప్ స్టార్స్ తెలుగునాటనే కాదు యావద్భారతంలోనూ లేరని చెప్పొచ్చు. ఇక ఏయన్నార్ అయితే ప్రపంచంలోనే లేరని, ఇద్దరు టాప్ స్టార్స్ కలసి అన్ని చిత్రాలలో నటించడం వరల్డ్ రికార్డ్ అనేవారు. అలాంటి యన్టీఆర్, ఏయన్నార్ ఇద్దరి నటజీవితాల అనుబంధం కూడా గమనించదగ్గదే. యన్టీఆర్ రాకముందు ఏయన్నార్ ఓ పౌరాణికంలో నటించారు. పలు జానపదాలతో సాగారు. ఓ చారిత్రకంలోనూ అభినయించారు. రామారావు సాంఘిక చిత్రంతోనే ఎంట్రీ ఇచ్చారు. తరువాత పౌరాణిక, జానపద, చారిత్రకాల్లో తనకు తిరుగులేదని చాటుకున్నారు. యన్టీఆర్ రాకతో ఏయన్నార్ సాంఘికాలకు టర్న్ అయ్యారు. చిత్రమేంటంటే యన్టీఆర్ హీరోగా రూపొందిన 'సంసారం' చిత్రంలో ఏయన్నార్ మరో హీరోగా నటించారు. అదే ఏయన్నార్ తొలి సాంఘిక చిత్రం. ఇక యన్టీఆర్, ఏయన్నార్ కలసి నటించిన మొదటి సినిమా 'పల్లెటూరి పిల్ల'. అదే యన్టీఆర్ కు తొలి జానపదం కావడం విశేషం! ఇలాంటి అనుబంధంతో పాటు వారిద్దరూ కలసి నటించిన 'గుండమ్మ కథ' కు ఓ ప్రత్యేకత ఉంది.

కన్నడలో విజయం సాధించిన 'మనె తుంబెద హెన్ను' అనే సినిమా ఆధారంగానే తెలుగులో 'గుండమ్మ కథ' రూపొందించారు. విజయా ప్రొడక్షన్స్ పతాకంపై బి.నాగిరెడ్డి, చక్రపాణి 'గుండమ్మకథ'ను నిర్మించారు. ఈ చిత్రానికి నిర్మాతల్లో ఒకరైన చక్రపాణి పర్యవేక్షణలో డి.వి.నరసరాజు తెలుగు సినిమాకు సంబంధించిన పలు మార్పులూ చేర్పులూ చేశారు. తెలుగులో కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించగా, తమిళ వర్షన్ 'మనిదన్ మారవిల్లై' కి చక్రపాణి డైరెక్టర్ గా వ్యవహరించారు. తెలుగులో యన్టీఆర్ పోషించిన పాత్రను తమిళంలో జెమినీ గణేశన్ ధరించారు. గుండమ్మగా నటించిన సూర్యకాంతం పాత్రను తమిళంలో సుబ్బమ్మగా సుందరీబాయ్ పోషించారు. ఇక ప్రధాన పాత్రల్లో ఇక్కడ నటించిన ఏయన్నార్, ఎస్వీఆర్, సావిత్రి, జమున వంటివారు తమిళంలోనూ నటించారు.

అసలైన విశేషమేంటంటే – 'గుండమ్మ కథ'లో నటించిన ఇద్దరు స్టార్స్ కు ఈ సినిమా ఓ స్పెషల్ గా నిలచింది. ఎలాగంటే 'గుండమ్మ కథ' యన్టీఆర్ కు 100వ చిత్రం, కాగా ఏయన్నార్ కు 99వ చిత్రం. 'గుండమ్మ కథ' సినిమా తెలుగునాట 1962 జూన్ 7న విడుదలయింది. ఇక తమిళ 'మనిదన్ మారవిల్లై' సినిమా ఏయన్నార్ కు 100వ చిత్రం. తమిళ వర్షన్ 1962 జూన్ 8న రిలీజయింది. అంటే ఒక్క రోజు తేడాతో ఏయన్నార్ 99వ చిత్రం, 100వ సినిమా విడుదలయ్యాయన్న మాట! విచిత్రమేంటంటే కమలాకర తెరకెక్కించిన తెలుగు చిత్రం 'గుండమ్మ కథ' ఘనవిజయం సాధించి, 1962 బ్లాక్ బస్టర్ గా నిలచింది. ఇదే కథతో తమిళంలో రూపొందిన 'మనిదన్ మారవిల్లై' పరాజయాన్ని చవిచూసింది. తెలుగు గుండమ్మ కథనే యథాతథంగా తమిళంలోనూ తెరకెక్కించినా ఎందువల్ల ఆ సినిమా పరాజయం పాలయింది అన్న అంశంపై నిర్మాతలు నాగిరెడ్డి, చక్రపాణి కొన్నాళ్ళ పాటు యోచిస్తూనే ఉన్నారట! తెలుగులో 'గుండమ్మ కథ' ఘనవిజయానికి గుండమ్మగా నటించిన సూర్యకాంతం, అంజి పాత్రలో కనిపించిన యన్టీఆర్ ప్రధాన కారణమని తరువాత జనం తేల్చేశారు. వీరిద్దరూ తమిళ వర్షన్ లో లేరు. అందువల్లే 'మనిదన్ మారవిల్లై' విజయాన్ని చవిచూడలేదని పలువురు అన్నారు. వారితోనే నాగిరెడ్డి, చక్రపాణి కూడా ఏకీభవించారు. యన్టీఆర్ 100వ చిత్రంగా వెలుగు చూసిన 'గుండమ్మ కథ' అప్పట్లో 24 కేంద్రాలలో శతదినోత్సవం చూసింది. తరువాత రజతోత్సవమూ జరుపుకుంది.

## డోపింగ్ ప్రకంపనలు.. ఏడుగురు అథ్లెట్లు, ముగ్గురు కోచ్‌లపై బ్యాన్

డోపింగ్ ఆరోపణలతో ఏడుగురు అథ్లెట్లు, ముగ్గురు కోచ్‌లపై నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) సస్పెన్షన్ వేటు వేసింది. జూనియర్ జాతీయ జట్టు చీఫ్ కోచ్ రమేష్ నాగ్‌పురితోపాటు ఇద్దరు అదనపు కోచ్‌లు కరంవీర్ సింగ్, రాకేష్‌లకు జరిమానా విధించింది నాడా. సస్పెన్షన్‌కు గురైన క్రీడాకారుల్లో పరాస్ సింఘాల్, పూజా రాణి, నలుబోతు షణ్ముగ శ్రీనివాసులు, చెలిమి ప్రతుష, శుభం మహారా, కిరణ్, జ్యోతి ఉన్నారు.

### యాంటీ డోపింగ్ సెల్ ఏర్పాటు

డోపింగ్ పరీక్షలకు సహకరించలేదనే ఆరోపణలతో ఈ ఏడుగురు క్రీడాకారులను నాడా సస్పెండ్ చేసింది. డోపింగ్ ఆరోపణలపై భారత అథ్లెటిక్స్ సమాఖ్య (%ూాఖీ×%) వేగంగా స్పందించింది. డోపింగ్ ఆరోపణలపై కోచ్‌లు వివరణ ఇవ్వాలని లేని పక్షంలో వారిపై నిషేధం విధిస్తామని హెచ్చరించింది. డోపింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న శిక్షణా కేంద్రాలను పర్యవేక్షించడానికి యాంటీ డోపింగ్ సెల్‌ను కూడా ఏర్పాటు చేసింది నాడా.

### బ్యాగ్రౌండ్ ఇదే..

నాడా సస్పెండ్ చేసిన ఏడు మంది అథ్లెట్లు వాళ్ల కేటగిరీల్లో బాగా సక్సెస్ అయినవారే. 19 ఏళ్ల సింఘాల్ ఖేలో ఇండియా యూత్ ఒలింపిక్స్–2024 గేమ్స్‌లో మెడల్ కొట్టాడు. పురుషుల 2000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో హరియాణా తరఫున బరిలోకి దిగి విజేతగా నిలిచాడు. శ్రీనివాస్ అనే మరో ఆటగాడు ఫెడరేషన్ కప్‌లో 200 మీటర్ల ఫైట్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. ఇక, కోచ్ రమేశ్ నాగపురి గురించి చాలా మందికి తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్)కు జూనియర్ చీఫ్ కోచ్‌గా సేవలు అందిస్తున్నారు.

# కృత్రిమ మేధ గురించి రెహ్మాన్...

కొత్తొక వింత– పాతొక రోత అంటూ సాగుతూ ఉంటుంది జనం. అయితే కొత్త మొహంమొత్తినప్పుడు పాతనే మళ్ళీ ఆలింగనం చేసుకోవడం మనుషుల సహజలక్షణం. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు కృత్రిమ మేధ వైపు పరుగులు తీస్తున్నారు. ఈ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ కారణంగా మానవులకు నిరుద్యోగ సమస్య ఎదురవుతుందని కొందరు సామాజిక శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ ఏ.ఐ. వైపే అందరూ దృష్టిని సారిస్తున్నారు. అందుకు సినిమా రంగమేమీ మినహాయింపు కాదు. ఒకప్పుడు ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ కారణంగా సామాన్యుల ఉపాధి కరవవుతుందని వాపోయిన హాలీవుడ్ దిగ్గజం జేమ్స్ కేమరాన్ (%జీఝఎవం ఝఎవతీశీఅ%) లాంటివారు కూడా పనులు చకచకా పూర్తి కావాలంటే ఏఐని ఉపయోగించక తప్పదు అనే నిర్ణయానికి వచ్చేశారు. అదే తీరున ఎందరో మూవీ టెక్నీషియన్స్ ఏఐని తమ ప్రాజెక్ట్స్ కు ఎలా ఉపయోగించుకోవాలో యోచిస్తున్నారు.




ముఖ్యంగా సంగీత దర్శకులు, గాయనీగాయకులు, గీత రచయితలకు కృత్రిమ మేధ చెక్ పెట్టేలా ఉందనీ అంటున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు సినిమాల్లోనూ ఏఐని ఉపయోగించి పాటలు కంపోజ్ చేస్తున్నారు. కొందరు ఏకంగా దివంగత గాయనీగాయకుల గళాలను ఇమిటేట్ చేస్తూ పాటలు రూపొందిస్తున్నారు. ఈ ప్రయోగాలు హర్షించదగ్గవి కావు అంటున్నారు ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎ.ఆర్.రహమాన్ (%ూ = ఝష్ట్రఝఎఝఅ%). మ్యూజిక్ వరల్డ్ లో ఏ మోడరన్ టెక్నాలజీ వచ్చినా దానిని అందిపుచ్చుకొని తన ప్రతిభను చాటుకుంటూ వస్తున్నారు రహమాన్. అలాంటి ఆయన కూడా ఏఐని వ్యతిరేకించడం చాలామందికి ఆశ్చర్యం కలిగిస్తోంది.

ఏ నూతన ప్రక్రియనైనా అందిపుచ్చుకోవడం మంచిదే కానీ, దాని వల్ల మానవాళికి ఏ మాత్రం ఉపయోగం ఉంది అనీ ఆలోచించాలని అంటున్నారు రహమాన్. అలాగని ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ కు తానేమీ వ్యతిరేకిని కాననీ రహమాన్ స్పష్టం చేశారు. అయితే కృత్రిమ మేధను ఉపయోగించుకుంటూ మన మేధకు పదను పెట్టాలే కానీ, మొత్తంగా దానిపైనే ఆధారపడితే అది కృత్రిమంగానే ఉంటుంది తప్ప ఒరిజినాలిటీని చూపించదనీ ఆయన హెచ్చరిస్తున్నారు. సంగీత ప్రపంచంలో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రయోగాలు చేయవచ్చునని ఆయన చెప్పారు. అయితే ఇతరుల స్వరాలను అనుకరించడం, దివంగత గాయనీగాయకుల గాత్రాలను పునఃసృష్టించడం సబబు కాదని రహమాన్ హితవు పలికారు. తద్వారా క్రియేటివిటీ మరుగున పడిపోతుందని, ఎవరికి కావలసిన గొంతను వారు అరువు తెచ్చుకుంటూ పాటలు అల్లుకుంటూ పోతే ఏది సహజమైనదో శ్రోతలు తెలుసుకోలేక అయోమయ పరిస్థితికి గురవుతారనీ ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో బాధ్యత వహించేవారెవరూ అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంతకు ముందు దుబాయ్ లో రహమాన్ నిర్వహించిన "అబండెన్స్ ఫర్ ద ఫ్యూచర్' (%ూఎబఅఝఅషెవ ఖీశీతీ ్ష్ట్రవ ఖీబ్‌బతీవ%) అనే ప్రోగ్రామ్ నిర్వహించారు. ఆ సమయంలోనే మెటాహ్యూమన్స్ (%వీమ్ఝష్ట్రబఝఅం%) సాయంతో ఓ బ్యాండ్ ను నిర్వహించబోతున్నానని ప్రకటించారు. వర్చువల్ 3డి టెక్నాలజీతో ఈ మెటాహ్యూమన్స్ ను క్రియేట్ చేస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 'అన్ రియల్ ఇంజిన్' (%ఖఅతీఝశ్రీ జుఅస్త్రఱఅవ%) టూల్ తో తాను సాగబోతున్నట్టు రహమాన్ తెలిపారు. ఏఐ టెక్నాలజీతో తన మ్యూజిక్ లో వండర్స్ సృష్టించబోతున్నారు రహమాన్. కృత్రిమ మేధకు తన స్వరజ్ఞానం జోడించి రహమాన్ రాబోయే రోజుల్లో సంగీతప్రియులను ఏ తీరున అలరిస్తారో చూడాలి.

# ముంబై హ్యాట్రిక్ విజయం..చెన్నైకు మరో ఓటమి





గత రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన ముంబై ఇండియన్స్ తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో కూడా గెలుపొంది హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో రాణించి చెన్నైపై ఘన విజయం సాధించింది. ఏకంగా 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. 177 పరుగుల లక్ష్యాన్ని ముంబై ఆడుతూ పాడుతూ ఛేదించింది. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీలతో రెచ్చిపోవడంతో మరో 26 బంతులు మిగిలి ఉండగానే ముంబై గెలుపొందింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై బ్యాటర్లు చాలా నెమ్మదిగా ఆడారు. జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, శాంట్నర్ వంటి క్వాలిటీ ముంబై బౌలర్లను ఎదుర్కొని వేగంగా పరుగులు చేయడానికి ఇబ్బంది పడ్డారు. అయితే చెన్నై మిడిలార్డర్ బ్యాటర్లు రవీంద్ర జడేజా (53), శివమ్ దూబే (50) అర్ధశతకాలతో పాటు ఆయుష్ మాత్రే (32) కూడా రాణించడంతో చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. ముంబై బౌలర్లలో బుమ్రా రెండు వికెట్లు తీశాడు. శాంట్నర్, ఛాహర్, అశ్వనీ కుమార్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

177 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబైకు మంచి ఆరంభం దక్కింది. తొలి వికెట్‌కు రోహిత్ శర్మ (76), రికెల్టన్ (24) తొలి వికెట్‌కు 63 పరుగులు జోడించారు. రికెల్టన్‌ను జడేజా అవుట్ చేయడంతో క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్ (68) అద్భుతమైన షాట్లతో అలరించాడు. వీరిద్దరూ చెన్నై బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. మరో 26 బంతులు మిగిలి ఉండగానే ముంబైకి విజయాన్ని అందించారు. ముంబైకి ఇది వరుసగా మూడో విజయం కాగా, చెన్నైకు ఈ సీజన్‌లో ఆరో ఓటమి.

## వెంకటేష్, అజయ్ దేవగన్ కు మోహన్ లాల్ షాక్



మలయాళం సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన 'దృశ్యం" ఫ్రాంచైజీ మూవీలు ఎంత పెద్ద హిట్టో చెప్పనక్కర్లేదు. అదే కథతో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో వేరు వేరు హీరోలు రీ–మేక్ చేసి, ఘన విజయాలను అందుకున్నారు. తెలుగులో విక్టరీ వెంకటేష్ "దృశ్యం, దృశ్యం 2"లో రాంబాబు పాత్రకు కనెక్ట్ అయిన తెలుగు ఆడియెన్స్, కమర్షియల్‌గా కాసుల వర్షం కురిపించారు. హిందీలోనూ అజయ్ దేవగణ్ కు బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బాస్టర్ అందించారు. అయితే ప్రస్తుతం 'దృశ్యం 3' కోసం డైరెక్టర్ జీతూ జోసెఫ్ ప్లాన్ చేస్తుండగా... ఓ బిగ్ ట్విస్ట్ తెరపైకి వచ్చింది.

'దృశ్యం 3' సినిమాను కేవలం మలయాళానికే పరిమితం చేయకుండా.. మోహన్‌లాల్ ఈసారి పాన్–ఇండియా లెవెల్లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు బజ్ వినిపిస్తోంది. అంటే తెలుగులో వెంకటేష్, హిందీలో అజయ్ దేవగన్ చేయకుండా, మోహన్‌లాల్ వెర్షన్‌నే అన్ని భాషల్లో చూడాల్సి ఉంటుందన్నమాట. అయితే ఇది ఎంతవరకు వర్కవుట్ అవుతుందన్న అనుమానాలు లేకపోలేదు. మోహన్‌లాల్ చేసే వెర్షన్‌ను తెలుగు, హిందీ ఆడియన్స్ ఎంతమేర ఆదరిస్తారన్నది బిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. 'దృశ్యం' థ్రిల్లర్ కాన్సెప్ట్ అయినా, హీరో మార్కెట్ కూడా విజయంలో కీలకం. తెలుగులో వెంకీకి, హిందీలో అజయ్‌కి ఉన్న క్రేజ్ .. మోహన్‌లాల్‌కి ఆయా భాషల్లో ఉందా అని ట్రేడ్ వర్గాలు చర్చిస్తున్నాయి. పాన్–ఇండియా రిలీజ్‌తో మోహన్‌లాల్ వెర్షన్‌కి బిజినెస్ లిమిటెడ్‌గానే ఉంటుందని.. అది చాలా చిన్న మొత్తమని అంటున్నారు. మరోవైపు వెంకటేష్ తెలుగు వెర్షన్‌లో నటిస్తే రూ. 80 కోట్ల నుండి100 కోట్ల బిజినెస్ ఈజీగా వచ్చే ఛాన్స్ ఉందని చెప్పుకుంటున్నారు. హిందీలో అజయ్ దేవగన్ మార్కెట్ అయితే భారీగానే ఉంటుంది. అదే మోహన్‌లాల్ అంటే ఆ స్థాయి బిజినెస్ జరగకపోవచ్చు. అలానే ఫలితంగా కూడా అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చుననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరి మలయాళ 'దశ్యం–3' మేకర్స్ దీని గురించి ఆలోచిస్తారో లేదో చూడాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609